గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి రు. 27-00
అర్ధ సంవత్సరానికి „ 14-00
3 నెలలకు „ 7-00
విడిగా 7 నయాపైసలు
ఆదివారం సంచిక 10 „
మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

R 100213

సంపుటి 17 సంచిక 265 • హైదరాబాదు 19—8—1964 బుధవారం • 4 పేజీలు 7 పైసలు

బ్యాంకు ఉద్యోగులకు ఆగస్టు 1 నుండి అలవెన్సుల హెచ్చింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 18: బ్యాంకు ఉద్యోగుల డిమాండ్ల వివాదంలో జరిగిన త్రైపాక్షిక చర్చలందు గుమాస్తాలకు 6 శాతం సబార్డినేట్ సిబ్బందికి 8 శాతం అలవెన్సు ఆగస్టు 1 నుండి పెంచాలని ఒప్పందం నేడు కుదిరింది.

సెప్టెంబరు 1 నుండి "ఎ" తరగతి బ్యాంకుల విషయంలో 4 వ పరియాను రద్దుపరుస్తారు కేంద్ర చీఫ్ లేబర్ కమీషనర్ ఈ పరియాలు వెళ్లాడిస్తూ ఈ అలవెన్సుల పెంపుదలవల్ల సుమారు 1 20 కోట్లు అధికవ్యయం తుంటుందన్నారు. మిగతా సమస్యల్ని ఆగస్టు 28 వ బొంబాయిలో జరిగే త్రైపాక్షిక ఉపసంఘం పరిశీలిస్తుంది.

జంట నగరాల్లో మూడుతరహాల బియ్యం కార్డులు జారీ

చవుకధరల దుకాణాలు 400కు పెంపు

ధాన్యం సప్లయి పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు మంత్రి వెల్లడి

సెప్టెంబర్ 1నాటికి ఏర్పాట్లన్నీ పూర్తి: నెలకు బస్తా సన్నబియ్యం పర్మిట్లకు కూడా అవకాశం

హైదరాబాద్, ఆగస్టు 18

నగరంలోని ప్రజలందరకూ ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకు ఆహార ధాన్యాలు అందుబాటు అయ్యేటి మిత్తం. లక్షల 60 వేల బియ్యం కార్డుల్ని ఈ నెలాఖరులోగా జారీచేయనున్నట్లు రాష్ట్రాహార మంత్రి శ్రీ బలరామిరెడ్డి నేడు విలేఖరులకు వివరించారు. ఈ బియ్యం కార్డులు మూడు తరహాలుగా ఉంటాయి. నగరంలో చవుక ధరల దుకాణాల సంఖ్యను కూడా నెమ్మదినెమ్మదినే 250 నుండి 400 కు పెంచుతున్నటు శ్రీ బలరామిరెడ్డి ప్రకటించారు.

ప్రభుత్వం నగరపౌరుల సౌకర్యార్థం జారీచేసే బియ్యం కార్డులరకాలు ఇవి-

వంద రూపాయల లోపు నెలసరి ఆదాయంగల కుటుంబాలవారికిగాను లక్షా 50 వేల కార్డులు ఇవ్వబడుతాయి. ఈ కార్డుల మీద కిలో 48 పైసల ధరగల ముతకబియ్యం మనిషికి రోజుకు 10 ఔన్సుల చొప్పున లభిస్తుంది. బియ్యం కాక గోధుమలు, గోధుమ పిండి, అవసరమైతే మేలురకం సన్నబియ్యం కూడా తీసుకోవచ్చు.

గుమాస్తాలు, ఉపాధ్యాయులు మున్నగు మధ్యతరగతి కుటుంబాల నిమిత్తం రెండోతరహా కార్డులు 80 వేల వరకూ జారీఅవుతాయి. ఈ కార్డుల మీద మధ్య రకం బియ్యం- అంటే కిలో 68 పైసలకు అమ్మే బియ్యం (మార్కెట్ ధర 69 పైసలు) తీసుకోవచ్చు. ఈ కార్డులు కలవారు 48 పైసల ధరకు లభించే ముతక బియ్యం తీసుకోనే వీలులేదు. కాని, గోధుమలు, గోధుమపిండి, మేలురకం సన్నబియ్యం తీసుకోవచ్చు.

ఇక మూడోతరహా కార్డుల మీద సన్నబియ్యం, గోధుమలు, గోధుమ పిండి పంచదార తీసుకోవచ్చును.

ఈ కార్డుల పరిధికి ప్రకారం ప్రజలకు ధాన్యం సప్లయి అయ్యేందుకుగాను నగరంలో చౌకధరల దుకాణాల సంఖ్యను కూడా 250 నుండి 400 కు పెంచుతున్నట్లు రాష్ట్రాహార మంత్రి శ్రీ బలరామిరెడ్డి తెలియజేశారు.

నగరంలో సప్లయి పరిస్థితి

ఇక నగరంలో ధాన్యం సప్లయి పరిస్థితిని గురించి వివరిస్తూ శ్రీ బలరామిరెడ్డి 1400టన్నుల సన్నబియ్యం 800 టన్నుల అక్కుళ్లు నిల్వలో ఉన్నవని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. కొద్దిరోజుల్లో 2 వేల టన్నుల బియ్యం నగరానికి రానున్నాయి. రెండు మూడు వారాలపాటు వారానికి 250 టన్నుల చొప్పున సూర్యాపేట వర్తకులు నగరానికి బియ్యం సప్లయి చేస్తామని అంగీకరించినట్లు కూడా మంత్రి వివరించారు.

బస్తా బియ్యంకొరకు పర్మిట్లు

నిజంగా కుటుంబపు ఖర్చుఉన్న వారైతే నెలకు ఒక బస్తా సన్నబియ్యం వరకూ పొందడానికి వీలుగా కలెక్టరు నుండి పర్మిట్ పొందవచ్చునని కొనుగోలుదార్లకు ఎట్టి ఇబ్బంది కలుగకుండా ఈ పర్మిట్ల నిమిత్తం ఒక శాఖనే ఏర్పాటు చేయాల్సిందిగా కలెక్టరుకు సూచించానని మంత్రి బలరామిరెడ్డి తెలియజేశారు. ఈ రకం పర్మిట్లపై ఇచ్చే బియ్యం బజారులో క్వింటల్ 71 రూపాయలకు అమ్ముడవుతాయని మంత్రి చెప్పారు.

చక్కెర కార్డులు

నగరంలో ఔన్సుల లెక్కన కొనుగోలుదారులకు చక్కెర లభించేందుకు లక్ష చక్కెర కార్డులు కూడా జారీ చేయబడగలవని మంత్రి అన్నారు.

ప్రతి చవుక ధరల దుకాణంలోను దినానికి మొదటితరహా కార్డులు 50 చొప్పున, రెండోతరహా కార్డులు 20 చొప్పున, కేవలం చక్కెర కార్డులు మరో 50 చొప్పున ప్రజలకు ధాన్యం సరఫరా చేయబడగలదని మంత్రి పేర్కొన్నారు.

గోధుమలు కిలో 40 పైసలు గోధుమపిండి కిలో 45 పైసలకు ఈ కార్డులమీద లభిస్తుందట.

చిల్లర వర్తకులకు, చవుక దుకాణాదారులకు సనత్‌నగర్‌లోని గోదాములవద్దనే నగదు చెల్లింపు పద్ధతిపై ధాన్యంకోటా అందజేసే సౌకర్యం కల్పిస్తున్నామని కూడా శ్రీ బలరామిరెడ్డి తెలియజేశారు.

పాక్ అధ్యక్ష స్థానానికి పోటీ చేసేవారికి తలా లక్షరూపాయలు

రావల్పిండి, ఆగస్టు 18

పాకిస్థాన్ అధ్యక్ష స్థానానికి పోటీ చేయుటకై నామినేషన్లు దాఖలు చేయువారిలో ఎవరి నామినేషన్లు సక్రమమైనవిగా పరిగణింపబడుతాయో అట్టివారు తమ ఎన్నికల ప్రచార వ్యయానికిగాను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ నుండి లక్షరూపాయల పొందవచ్చునని పాకిస్థాన్ అధ్యక్ష ఎన్నికలబిల్లులో ఒక సవరణ చేర్చబడినది.

ఈబిల్లు రెండవ పరిశీలనమపాకిస్థాన్ నేషనల్ అసెంబ్లీ నిన్ననే పూర్తి చేసింది.

నెహ్రూ స్మారక నిధి

గోలకొండపత్రిక "నెహ్రూ స్మారక నిధి"కి విరాళాలను సేకరిస్తున్నది. ఈ నిధికి విరాళాలు ఒక రూపాయికి తక్కువ కాకుండాపంపాలి. మావత్రికకు చేరిన విరాళాలు వారం వారం "రుద్రనిధి"కి పంపబడుతాయి. విరాళాలు పంపిన వారిపేర్లు ప్రతి ఆదివారం "గోలకొండ పత్రిక"లో ప్రచురించబడుతవి.

—సంపాదకుడు

అయూబ్-శాస్త్రి సమావేశం

కైపకాశ్ పాక్ పర్యటన అనంతరం తేలుతుందట

న్యూఢిల్లీ, ఆగస్టు 18

షేక్ అబ్దుల్లా నేడు రాష్ట్రపతిని, ప్రధానిని కలిశాడు. జయప్రకాశ్ నారాయణ బృందం పాక్ పర్యటన నుండి తిరిగి వచ్చిన తర్వాత అయూబ్-శాస్త్రి సమావేశం తేదీ ఏదైనా తేదీ వచ్చునని అతడన్నాడు. ఆ ఇరువురి సమావేశం జరిగిన తర్వాతగాను తాను పాక్ పర్యటనకు పోవన్నాడు కూడా.

నిరశన దీక్షలపై లోహియాఅభిప్రాయం

అలహాబాద్, ఆగస్టు 18

నిరశన దీక్షలు ఆహార సమస్యను పరిష్కరించలేవు, పెరుగుతున్న ధరల తగ్గించలేవు అని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా అభిప్రాయపడినారు.

ఇక్కడ ఒకబహిరంగసభలో డాక్టర్ లోహియా ప్రసంగిస్తూ ఆహార ధాన్యాల కొరత పెరుగుతున్న ధరల పరిస్థితిని ప్రభుత్వం గ్రహించేలా చేయడానికి నిరశన దీక్షలకు బూనడ వల్ల ఏమాత్రం ప్రయోజనం లేదని నిరశన దీక్ష అనేది నేడు అకలిలో మాడే పేలాది ప్రజలను హేళన చేయడానికి ఉద్దేశింపబడినదేనని శ్రీ లోహియా అన్నారు.

గుజరాత్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

అహ్మదాబాద్, ఆగస్టు 18

గుజరాత్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ఒకటి ఈ నెల 24 న విధాన సభ ముందుకు రాగలదని భావించబడుతున్నది.

ఆహారధాన్యాల ధరలను అరికట్టలేని పరిస్థితిపట్ల అసంతృప్తి పూర్వకంగా ఈ అవిశ్వాస తీర్మానం తేబడుతున్నది.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ బి. బి. పటేల్ తెస్తున్న ఈ అవిశ్వాస తీర్మానం విధానసభ అజెండాలో చేర్చబడింది.

తేయాకు గింజలనుండి నూనె

న్యూఢిల్లీ, ఆగస్టు 18

పశ్చిమబెంగాల్ లో ఆవనూనె కొరత కారణంగా తేయాకు విత్తులనుండి నూనెను తీయడానికి కలకత్తాలోని సైన్స్ లేబొరేటరీలో ప్రయోగాలు జరుగుతున్నాయి.

విప్లవ విరమణకు నాగుల ఆమోదం

సెప్టెంబరు 5 అర్ధరాత్రి నుండి ఒప్పందం అమలు: మైకేల్ స్కాట్ వెల్లడి

కోహిమా, ఆగస్టు 18

నాగరాష్ట్రమంతటా విప్లవ కార్యలను సెప్టెంబర్ 5 వ తేదీ అర్ధరాత్రినుండి (తెల్లవారుతే 6 వ తేదీ) పూర్తిగా నిలిపివేసి యుద్ధ విరమణ పాటించడానికి ప్రభుత్వ ప్రతిపాదనను నాగవిప్లవకారులు అంగీకరించారు. ఇక్కడికి 40 మైళ్ళ దూరానగల ఛాఖేసాంగ్ ప్రాంత లో ఒక రహస్య నాగవిప్లవ కేంద్రంనుండి నేడు తిరిగివచ్చిన మైకేల్ స్కాట్ నాగవిప్లవకారుల ఆమోదాన్ని ప్రభుత్వానికి తెలియజేశాడు.

మైకేల్ స్కాట్ నేడు కోహిమా చేరుకోగానే నాగరాష్ట్ర ముఖ్యమంత్రి షిలూ ఆవోను, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి యుద్ధవిరమణ ప్రతిపాదనలను రహస్య విప్లవ నాయకులు ఆమోదించారని తెలియచేశాడు.

తర్వాత స్కాట్ ఒక ప్రకటనచేస్తూ పొరుగునఉన్న మణిపూర్ రాష్ట్రంలో రహస్యంగా ఉండి విప్లవ చర్యలకు పూనుకుంటున్న యూనిట్లతోసహా అన్ని విప్లవ యూనిట్లకు తమ ఆమోదాన్ని అర్జంటుగా తెలియజేస్తూనామని నాగ నాయకులు నిన్న నాకు తెలియజేశారని వెల్లడించాడు. యుద్ధవిరమణ ఒప్పందాన్ని తాము తుచ తప్పకుండా అనుసరిస్తామని వారు హామీ ఇచ్చారట.

నాగ విప్లవకారుల ఆమోద వార్త నాగరాష్ట్ర ప్రశాంతికి తొలిమెట్టు అని అభిజ్ఞవర్గాలు వ్యాఖ్యానించాయి. వచ్చే నెల రెండోవారంలోనే కోహిమాలో కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికార వర్గం నాగనాయకులతో సమాలోచనలకు పూనుకుంటుందనీ ఈ ప్రతినిధి వర్గంలో షిలూఆవో ఉండగలరనీ అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా, మైకేల్ స్కాట్ లు కూడా చర్చలకు సంబంధించి వ్యవహరించగలరనీ భావించబడుతున్నది.

మూడువేల మలేసియన్లకు సైనిక శిక్షణ

కౌలాలంపూర్, ఆగస్టు 18

మూడువేల మలేసియా యువకులకు ఈ అక్టోబరులో సైనిక శిక్షణ ప్రారంభమవుతుంది. ఇందులో రెండు వేలమంది సాయుధ సైన్యాలలో మరో ఒకవేయిమంది పౌరరక్షణ దళాలలో చేర్చుకోనబడుతారు.

మలేసియా ఫెడరేషన్‌పై ఇండోనేసియా కత్తికట్టడం వల్ల మలేసియా పౌరులకు సైనికశిక్షణను విస్తృతం చేస్తున్నది.

ఒకే రాకెట్టుతో రష్యాచే మూడు ఉపగ్రహాల ప్రయోగం

మాస్కో, ఆగస్టు 18

సోవియట్ శాస్త్రజ్ఞులు ఈవేళ మూడు ఉపగ్రహాల్ని ఒకే రాకెట్ ద్వారా కక్ష్యలోకి పంపించారు.

మునుపు రెండుసార్లు మాత్రం ఒకే రాకెట్టుతో రెండేసి ఉపగ్రహాల్ని పంపడం జరిగింది మూడు ఉపగ్రహాల్ని ఒకే రాకెట్టుతో పంపడం ఇదే మొదటిసారి.

నేడు పంపిన ఉపగ్రహాలు కాస్మోస్ 88,89,40.

"ఉత్తరప్రదేశ్ బంద్" ఉద్యమ వైఫల్యం

అలహాబాదు, ఆగస్టు 18

కమ్యూనిస్టు, సంయుక్త సోషలిస్టుపార్టీల పిలుపుపై నేడు జరిగిన హడ్తాళ్ళవల్లఅలహాబాద్ వారణాశి నగరాల్లో సాధారణ ప్రజాజీవితం స్తంభించిపోయింది. ఇంతేతప్ప మిగతా ప్రదేశాలన్నింటా హడ్తాళ్ పిలుపు విఫలమైంది.

లక్నోలో హడ్తాళ్ పిలుపు అంతగా పాటించబడలేదు. గోరఖ్‌పూర్‌లో స్వల్పంగా హడ్తాళ్ జరిగింది. కాన్పూరులో మూడునాలుగు మిల్లులు, కొన్ని విద్యాసంస్థలు పనిచేయలేదు.

"ఉత్తరప్రదేశ్ బంద్" ఉద్యమం క్రింద జరిగిన ఈహడ్తాళ్ ఘోరీయెత్తున విఫలమైనట్లు జిల్లాలనుండి అందిన వార్తలవల్ల తెలియవస్తున్నది.

నేడు హడ్తాళ్‌ను పురస్కరించుకుని ఒక సినిమాహాలును మూసివేయించే ప్రయత్నంలో రాళ్ళురువ్వి దౌర్జన్యానికి దిగిన 8 వేలమంది జనసముహంపైన నేడుఅహ్మదాబాద్ పోలీసులు స్వల్ప ముగాలాఠీఛార్జి జరిపారు.

సంయుక్త సోషలిస్టు పార్టీ అధికధరలు ఆహార ధాన్యాలకొరతనుతగ్గించుకొని ప్రారంభించిన సాధారణ సమ్మెవల్ల అలహాబాద్ పట్టణ జీవితం నేడు స్తంభించింది. గరంలోని అన్నిదుకాణాలు, వ్యాపార సంస్థలు మూసివేయబడినవి నగరంలోని ధాన్యపు మార్కెట్లు హెచ్చిగంజీ, ఖలీపాడి బజారు పాంతులు నిర్మానుష్యంగా కాన్పించాయి. కారు గాయలు మరియు మాంసపు మార్కెటులు గూడా మూసివేయబడినవి

సైకిల్ రిక్షాలు ఎక్కడా రోడ్లపై కాన్పించలేదు.

కళాశాలలు, పాఠశాలలకు పెద్ద విద్యార్థులు పూర్తిగా హాజరు కాలేదు. సంయుక్త సోషలిస్టుపార్టీకార్యకర్తలు నగరంలోని వివిధ భాగాలకు వెళ్ళి దుకాణాలను మూసివేయవలసిందిగా కోరారు.

నేడు సినిమాహాలువద్ద సంఘటనలో 90 మంది అరెస్టయ్యారు. 24 మంది గాయపడ్డారు. ఇంతకుపూర్వమ ఒక కళాశాలవద్ద కూడా స్వల్పఘర్షణ జరిగింది.

ఇంతవరకు ఈ సమ్మె మూలయుగా అలహాబాద్ పట్టణంలో అవాంఛనీయ సంఘటనలేవీ జరుగలేదు.

కాశీలో కూడా నేడు కొంత హడ్తాళ్ జరిగింది. దీనికి కమ్యూనిస్టులు సంయుక్తసోషలిస్టుపార్టీలు నాయకత్వం వహించాయి, కాంగ్రెసు, జనసంఘం, సంతపార్టీలు హడ్తాళ్‌లో చేరవద్దనవారకు విజ్ఞప్తులుచేశాయి.

ఆంధ్రప్రదేశ్ పాత్ర్యగంధ ముద్రణాలయంలో 16 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మెకానికల్ కంపోజింగ్, ఫోటో ఎన్‌గ్రేవింగ్ ప్లాంటులకు ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం.

కనిగిరి. ఉదయగిరి తాలూకాల్లో నీటి కొరత

నెల్లూరు, ఆగస్టు 18

నెలిగందల సమితి అధ్యక్షుడు శ్రీ వి పిచ్చిరెడ్డి, శాసన సభ్యుడు శ్రీ పి వెంకటరెడ్డి నేడొక ప్రకటనచేస్తూ కనిగిరి, ఉదయగిరి తాలూకాల్లో క్రితం లేదు ఈయేడు వర్షాభావంవల్ల మంచి నీటికొరతువేధించబడుతున్నట్లుతెలియజేశారు.

సుమారు 20 వేల ఎకరాల మెట్ట పైరు దెబ్బతిన్నట్లు కూడా వారు చెప్పారు.

నాకుటుంబ సభ్యుల పరిశ్రమ లింకా ప్రారంభమే కాలేదు

తన ఇంటిపై వ్యయాన్ని గూర్చి, ప్రణాళికాశాఖ ఉత్తర్వులనుగురించివచ్చినవార్తలన్నీ బూటకాలని ఆర్థిక మంత్రి డా॥ చెన్నారెడ్డి విపులీకరణ

హైదరాబాద్, ఆగస్టు 18

రాష్ట్రార్థికమంత్రి డా॥ ఎం.చెన్నారెడ్డి ఇటీవలగా తమ గృహం నిమిత్తం అభివృద్ధి పనులకు 88 వేల రూపాయలు పైగా వ్యయపరిచినట్లు కొన్ని పత్రికల్లో వచ్చినవార్తల్ని ఖండిస్తూ కేవల నిర్మాణాలకై ఖర్చు రు. 2590 అనీ మిగతా వ్యయమంతా ప్రభుత్వ ఆస్తులకిందకు వచ్చేదేననీ ఒక వివరణ ప్రకటనచేశారు. ఆయన కుటుంబసభ్యులకు లక్షుపరిశ్రమల్ని నెలకొల్పేవిషయంలో ఋణాల మంజూరినిగురించి కూడా డా॥చెన్నారెడ్డి ఈప్రకటనలో వివరించారు.

తమ ఇంటిపైఖర్చు చేయబడినట్లు ఆరోపించబడిన రూ. 88,108.10 పైసల ప్రభుత్వ ధనానికి సంబంధించి సాధారణ పరిపాలనశాఖ, పబ్లిక్ వర్క్సుశాఖ రికార్డులనుండి సేకరించిన వివరాలు ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఇలా తెలియజేశారు:

ఫర్నీచరూ 10 670.00,ఎయిర్ కండిషనర్ రూ. 2,937.00, ఫ్యాన్లు రెఫ్రిజిరేటర్, ఎలక్ట్రిక్ పంప్ మోటర్ వాటోసహా విద్యుచ్ఛక్తి పనులు రూ. 11,490, శానిటరీ ఏర్పాట్లు రూ. 8,560, భవనం, విద్యుచ్ఛక్తి నీటి సౌకర్యాల నిర్వహణ, ఇతర మరమ్మతు మార్పులకు జరిగిన వ్యయం రు 6,927.10, గార్డురూమ్ మోటారుషెడ్ల నిర్మాణము రూ. 2,510.

కాగా ప్రభుత్వ అవసరాలకై ఉద్దేశించబడిన గార్డురూం, గేరేజీలనిర్మాణం నిమిత్తం రూ. 2 590.10 న.పై వెచ్చించబడ్డాయని తెలుసుకోవచ్చు. మిగతాడబ్బు ప్రభుత్వ ఆస్తులకిందకు వచ్చే విప్పిచేయదగిన ఫిట్టింగులకూ, విద్యుచ్ఛక్తి, మంచినీళ్ళ వినియోగానికి సంబంధించిన ఖర్చులకూ, వాటినిర్వహణకూ, రెండున్నర సంవత్సరాల పాటు అఫిట్టింగుల నిర్వహణకింద వెచ్చించబడినదని డా॥చెన్నారెడ్డి తమ ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వావసరాలకు యీఇంటి వాడకం తీరినప్పుడే యీడబ్బుచెల్లింపు విషయం పరిశీలింపబడవలసివున్నప్పటికీ ఇందుకు అప్పుడే ఈచెల్లింపు ఏర్పాట్లు జరిగాయని కూడా ఆయనఅన్నారు.

రెండు లఘుపరిశ్రమలను నెలకొల్పే నిమిత్తం తనకుటుంబసభ్యులకు ఋణాలు మంజూరు చేయబడిన సమంజస్యాన్ని గురించి వివరిస్తూ డా॥ చెన్నారెడ్డి లఘుపరిశ్రమ నెలకొల్పాలనే అభిప్రాయము 1960 సం.లో తమ పెద్దకుమారుడు బతికివున్న రోజుల్లో తాను మంత్రిగా లేని రోజుల్లోనే కలిగిందనీ నిజామాబాదు పారిశ్రామికవాడలో ఒకయూనిటును కేటాయించవలసిందిగా దరఖాస్తుపెట్టినా అప్పట్లో ఆపారిశ్రామిక వాడ ఇంకా తయారుకావలసివున్నందున సనత్‌నగర్‌లో సహకార పారిశ్రామిక వాడలో ఒక యూనిటుకై దరఖాస్తుచేశామనీ ఇంతట్లోఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల అభివృద్ధి సంస్థఏర్పడి ఋణాలను మంజూరుచేయడం ప్రారంభించగా యంత్రాలు కొనుగోలుకై ఋణం నిమిత్తం దరఖాస్తుచేశామనీ, అది మంజూరైందనీ ఈ సహకార పారిశ్రామిక వాడకూడా ఇంకా పూర్తిగా తయారుకానందున ఒకపరిశ్రమను సత్వరమే నెలకొల్పాలన్న ఉద్దేశంలో, మరొకస్థలం లభించడంతోనే ఋణం నిమిత్తం దరఖాస్తు చేయగా అది కూడా మంజూరైందని తెలియజరిచారు.

19.8 ఫిబ్రవరి 20 వ తేదీనా, 1938 నవంబరు 29 వ తేదినా జరిగిన ఋణసహాయ సంస్థ సమావేశాల్లో మొత్తం 82 దరఖాస్తులకు 18 దరఖాస్తులను మాత్రమే త్రోసిపుచ్చినట్లాయన పేర్కొన్నారు.

అందరికీ ఎర్పించే నిబంధనల ప్రకారమే స్థిరాస్తుల విలువలో గరిష్టంగా 75 శాతం మాత్రమే, యీ అడ్వాన్సు ఉండనీ మంజూరైన అడ్వాన్సు మొత్తం రూ. 1,80.000 లలో కేవలం రూ. 45,480 లకు మాత్రమే పొందామని చెన్నారెడ్డి తెలిపారు. ఇందులో పరిశ్రమల స్థాపనకు అవసరమైన 8387 85 చదరపుగజాల భూమి విలువలో 75 శాతం అయిన రూ 20,220 ఉన్నాయనీ చదరపు గజానికి రూ. 10 చొప్పున విక్రయించగా రూ. 8 చొప్పునే విలువకట్టి ఋణం ఇచ్చినట్లాయన వివరించారు.

ఆ స్థలంలో ఇప్పటికి భవనాలు నిర్మాణం దశలో ఉన్నాయనీ యంత్రపరికరాలు కొనుగోలుకై వాస్తవంగా ఇంకా డబ్బును పొందలేదనీ మంత్రి తెలిపారు.

ఈ రోజు వరకు పని ప్రారంభించని యూనిట్లలో ఒకటైన విజయా ఫీడ్స్ నుంచే అన్ని ప్రభుత్వ-ప్రయివేటు కోళ్ళ పెంపకం కేంద్రాలు కోళ్ల ఆహారాన్ని కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రణాళికశాఖ ఆదేశాలు జారీచేసినట్టు ఒక వారపత్రికలో ప్రచురించడం నిరాధారం కపటవర్తమానమని డా॥ చెన్నారెడ్డి అన్నారు.

మంత్రులు, ఉన్నత పదవులలోఉన్న ఇతర వ్యక్తుల కుటుంబసభ్యులు, ఇతర పౌరులమాదిరిగానే గౌరవనీయమైన జీవనోపాధికి ప్రయత్నించడానికి ఆలోచించాలా వద్దా అనే ప్రాథమిక ప్రశ్న దీనివల్ల ఉత్పన్నమవుతున్నదని ఆయన ప్రస్తావించారు.

కొన్ని ఆస్తులను విక్రయించి అయినా తీసుకున్న రుణమొత్తాన్ని తిరిగి చెల్లించడానికి అవసరమైన చర్యలు తీసుకొనేట్లు చూడాలని సలహా ఇవ్వడానికే తాను ప్రాధాన్యం ఇస్తున్నానని కూడా మంత్రి డా॥ చెన్నారెడ్డి తమ ప్రకటనలో పేర్కొన్నారు.

పదితాడి పంచదార ఫ్యాక్టరీలు

స్థాపనకు ఖాదీ గ్రామపరిశ్రమల బోర్డు నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 18

రాష్ట్రపు వివిధ భాగాలలో ఈ సంవత్సరం పది పంచదార కర్మాగారాలు తన ప్రత్యక్ష నిర్వహణలో స్థాపించుటకు ఆంధ్రప్రదేశ్ ఖాదీ మరియు గ్రామపరిశ్రమలబోర్డు నిర్ణయించింది.

ఖాదీ గ్రామపరిశ్రమలబోర్డు చైర్మన్ ఎ భగవంతరావు ఈ సమాచారాన్ని నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు. ఈకర్మాగారములొక్క రోజుకు పదన్నచక్కెరను ఉత్పత్తి చేయగలదు ఒక్కొక్క కర్మాగార స్థాపన వ్యయం రూ. 25 లక్షలు టుంది. ఇప్పటికే మన రాష్ట్రములో మూడు ఖాదీ పంచదార కర్మాగారాలు ఉన్నాయి. వీనిలో రెండు ఖాదీ గ్రామపరిశ్రమల బోర్డు ఆధ్వర్యములో కలవు.

1964-65 సంవత్సరానికి ఖాదీ ఉత్పత్తుల పరిశ్రమలకై గ్రాంట్లు మరియు అప్పులుగా ఇవ్వడానికి రూ. 45 లక్షల ఈబోర్డు ప్రత్యేకించ నిర్ణయించింది.

బందిపోటు దొంగలు అపహరించిన ఇంజనీర్ విడుదల

గ్వాలియర్, ఆగస్టు 18

చంబాల్ కెనాల్ ప్రాజెక్టు అసిస్టెంటు ఇంజనీర్ శ్రీ శంకర్ లాల్ శర్మను బందిపోటు దొంగలు విడిచిపెట్టారని నేడొక్కడకు అందిన సమాచారం తెలుపుతున్నది.

మోరెనా జిల్లాలో పహారాగరాపోలీసుస్టేషన్‌కు రెండు మైళ్ళ దూరానగల ఒక ప్రదేశం నుండి కొన్నిరోజులక్రితం ఇతనిని బందిపోటు దొంగలు ఎత్తుకు వెళ్లారు.

నిర్విరామంగా తమను వేటాడుతున్న పోలీసుల ఒత్తిడికి భయపడిన ఈ ముఠా శ్రీ శంకర్‌ను విడిచిపెట్టారని తెలుస్తున్నది.

తాడేపల్లిగూడెంలో ధాన్యం ధరల అస్తవ్యస్త స్థితి

తాడేపల్లిగూడెం, ఆగస్టు 18

ఆహార ధాన్యాల వాణిజ్య కేంద్రాలలో ముఖ్యమైనదగు తాడేపల్లిగూడెంలో అక్కుళ్ళ ధాన్యం మైసూరుకు ఎగుమతి చేయబడుతున్నదనీ ఉన్నుడు బియ్యం కేరళకు పంపబడుతున్నదనీ ఈఎగుమతులపై సరైన నిఘా ఏమీ లేదనీ తెలుస్తున్నది.

గరిక సన్నాలు ధాన్యం ధర పెరిగింది మిల్లర్లు అక్కుళ్లను గరిక సన్నాలను కలపుతున్నందువల్ల నూ ప్రభుత్వం అధిక ధరలు నిర్ణయించినందువల్ల నూ కొనుగోలు ప్రజలు ఎక్కువగా ఈ గరిక సన్నాలనే రైతులనుండి కొంటున్నందున ధర పెరుగుతున్నట్లు తెలుతున్నారు.

ధరల పరిస్థితికి నిరసనగా కమ్యూనిస్టు పార్టీ తాడేపల్లిగూడెంలో ఈ నెల 24 న సత్యాగ్రహం జరుపుతుందట.

గొప్ప తగ్గింపు అమ్మకం

ఆగస్టు 31వ తేది వరకు

10 శాతం నుండి 25 శాతం వరకు తగ్గింపు

కంచి, బెంగళూరు, బనారస్, ధర్మవరం పట్టు చీరెలు మరియు మద్రాసు, కోయంబత్తూరు, సేలం, చేనేత చీరెలపై తగ్గింపు ఇవ్వబడును

ఈ సదవకాశమును ఉపయోగించుకొనండి

బెజుగం వెంకయ్య

(B. VENKIAH)

రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 72848

C.P/B.V.1

మాజీ ఎం. ఎల్. ఎ. శ్రీ కొండల్ రెడ్డి హత్య

హైదరాబాద్, ఆగస్టు 18

పూర్వపు హైదరాబాద్ శాసనసభ మాజీ ఎ. ఎల్. ఎ. అగు శ్రీ కొండల్ రెడ్డిని ఈ నెల 16వ తేదీ వేకువజామున కరీంనగర్ జిల్లాలోని పొత్కపల్లి రైల్వేస్టేషన్ వద్ద ఎవరో కత్తితో పొడిచి చంపివేశారు.

రైల్వేస్టేషన్‌కు శ్రీ కొండల్ రెడ్డి వస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఈతనిపైబడి కత్తులతో పొడిచారట ఈ హత్యనుగూర్చి విచారించుటకై రైల్వే పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్ పొత్కపల్లికి వెళ్ళుతున్నారు.

35 ప్రాజెక్టులకు విదేశీ సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

విదేశీ సహాయంతో కూడుకొన్న ముప్పదిందు ప్రాజెక్టులకు భారత ప్రభుత్వ ఆమోదం లభించింది. ఈ పరిశ్రమలలో 10 క్రొత్తవి 12 ప్రస్తుతం పనుస్తున్నవి. వీటికి విదేశీ ఆర్థిక సహాయం లభిస్తుంది. మిగతా పద మూడు పరిశ్రమలకు సాంకేతిక సహాయం లభిస్తుంది.

పై ఆరువదిరెండు పరిశ్రమలకు రు. 117.1 మిలియన్‌ల ద్రవ్యము కావాలి. ఇందులో రు. 85.3మిలియనుల విదేశీమారక ద్రవ్యం ఉంటుంది.

ఇద్దరు పాకిస్తానీ రజాకార్ల మృతి

జమ్మూ, ఆగస్టు 18

గడచిన మూడు రోజులలో యుద్ధ విరమణ రేఖ యొక్క పూంచ్ విభాగమును భారత సరిహద్దు గస్తీ దళాలు ఇద్దరు పాకిస్తానీ రజాకార్లనుచంపారు. మరొక రజాకారును గాయపరిచారు. నాల్గు స్థలాలలో పాకిస్తాన్ పోరాట వివరణ ఉల్లంఘించింది. ఈసందర్భంగా సమితి పరిశీలకులకు ఆహ్వానం తెలుపబడింది.

ప్యారిస్‌లో భారత రసాయనిక పరిశ్రమల మంత్రి

ప్యారిస్, ఆగస్టు 18

భారతప్రభుత్వ మూడవ మరియు రసాయనిక పరిశ్రమలమంత్రి హుమాయూన్ కబీర్ ఆరు రోజుల మజాంపై నిన్న ఫ్రాన్స్‌నుండి ఇక్కడికి వచ్చారు. వీరు ఫ్రెంచి మూడవ మరియు రసాయనిక పరిశ్రమల పరిశీలిస్తారు. ఫ్రెంచి పరిశ్రమలమంత్రి మారిస్ జొక్సానోవ్‌స్కితో సంప్రదించుతారు.

శ్రీ కబీర్ సోవియట్ యూనియన్ రుమానియా పోలెండ్ చెకోస్లవేకియాల పర్యటించి ఇక్కడికి వచ్చారు. ఆక్కడినుండి ఆగస్టు 22న లండన్‌కు వెళ్ళుతారు.

పశ్చిమ బెంగాల్‌కు అవమానకరత

వేరుసెనగ సోయా చిక్కుడు మూలల వాడకానికి ప్రయత్నం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

పశ్చిమ బెంగాల్‌లో ఏర్పడిన అవమానకరతను తీర్చుటకు కేంద్ర ప్రభుత్వం వేరుసెనగ మూలను అట్టోబరు మాసంవరకు తగినంతగా సరఫరా చేయగలదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి పి. సి. సేన్ నేడుపత్రికా ప్రతినిధులకు తెలిపారు.

కేంద్ర ఆహారమంత్రి సి. సుబ్రహ్మణ్యం సోయా చిక్కుడు మూలను గూడా పశ్చిమ బెంగాల్‌కు సరఫరా చేయడానికి హామీనిచ్చారని శ్రీ సేన్. ఇప్పుడు పశ్చిమ బెంగాల్ ప్రజలు కేవలం అవమానకరమే కాక వేరుసెనగ కొబ్బరిమూలల గూడా వాడుతున్నారట. పశ్చిమ బెంగాల్ లో ఏటా 15లక్షల మణుగుల అవమానకర ఖర్చవుతుంది. ఇందులో మూడు లక్షల మణుగులే పశ్చిమ బెంగాల్ లో ఉత్పత్తి అవుతుంది. మిగతాది యు. పి. నుండి దిగుమతి చేసుకోబడుతుంది.

శ్రీ శాస్త్రికి మహేంద్ర రాజు ఆహ్వానం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

నిలుచూసుకొని నేపాల్ పర్యటనకు రావలసిందిగా మహేంద్రరాజు భారతప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని ఆహ్వానించారు. గతవారము నేపాల్ రాయబారిద్వారా ఆ ఆహ్వానాన్ని మహేంద్రరాజు శ్రీ శాస్త్రికి అందజేసినట్లు తెలుస్తున్నది. కిందటేడు హాంగ్‌కాంగ్ మంత్రి హోదాలో శ్రీ శాస్త్రి నేపాల్ వెళ్ళివచ్చారు. త్వరలోనే ఈ ఆహ్వానంపై శ్రీ శాస్త్రి నేపాల్ పర్యటన తేదీలు నిర్ణయము కావచ్చు. విదేశాంగమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ వచ్చేఆదివారంనాడు నేపాలుకు మూడుదినాల పర్యటనపై వెళ్ళనున్నట్లు పాఠకులకు విదితమే.

కాంధ్రకోధినం॥ శావణ శు॥ ద్వాదశి పూర్తి పూర్వాషాఢ తె 5-25 వ వ 1-22 మొ॥ 8-9వరకు (శాలివాహన శకము: 28-5-1886) 19-8-1964 బుధవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

19 ఆగస్టు 1964

బుధ వారము

పాకిస్తాన్ దుష్ట బుద్ధి

—×—

గడచిన నాలుగయిదు రోజులలో పాకిస్తాన్ సైనికులు జమ్మూ-కాశ్మీరు లోని యుద్ధ విరమణ రేఖను పలు పర్యాయాలు ఉల్లంఘించిన సంఘటనలను గురించిన వార్తలు పత్రికలలో ప్రకటితమైనవి. ఆగస్టు పదునాలుగవ తేదీన అనగా పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవమునాడు, ఆగస్టు పదిహేనవ తేదీన భారత స్వాతంత్ర్య దినోత్సవమునాడు గూడ పాకిస్తాన్ సైనికులుజమ్మూ-కాశ్మీరులోని యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించి మన సరిహద్దులలోనికి చొచ్చుకొనివచ్చి, మన సైనికుల మీద కాల్పులు సాగించినట్లు పత్రికలలో ప్రకటితమైన యీ వార్తల వలన స్పష్టమగుచున్నది. స్వాతంత్ర్య దినోత్సవాలకు భంగకరమయిన, ఒకవైపున స్నేహపూర్వకమైన శాంతి సందేశాలు యిచ్చుకొనుచున్న సందర్భములోనైనా పాకిస్తాన్ హింసాత్మకమైన దురాక్రమణ చర్యలను విరమించుకొనలేక పోయినది. జమ్మూ, కాశ్మీరులో యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించడము, భారత సరిహద్దుల లోనికి చొచ్చుకొని రావడము, భారత సైనికులమీద కాల్పులు జరుపడము, భారత భూభాగమైన కాశ్మీరులో, విచ్ఛిన్నకర చర్యలను జరుపడము పాకిస్తానుకు క్రొత్త కాదు. ఇది వరకు యిటువంటి సంఘటనలు చాల జరిగినవి; యింతకంటె తీవ్రమైన సంఘటనలు జరిగినవి. ఈయుద్ధవిరమణ రేఖ అతిక్రమణ సంఘటనలను గూర్చి విచారణ జరిపిన ఐక్యరాజ్య సమితి పరిశీలకులు పాకిస్తాన్ సైనికులదే తప్పని అనేక సందర్భాలలో నివేదికలు సమర్పించినారు. అయినప్పటికిని ఐక్యరాజ్య సమితికిగాని, భద్రతా సమితికిగాని యీవిషయములో చీమ కుట్టినట్లుగూడ లేదు.

ఐక్యరాజ్య సమితి పరిశీలకులు నివేదికలను లెక్క చేయకుండా పాకిస్తాన్ సైనికులు యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించుచునే యున్నారు. ఒకవైపున పాకిస్తాన్ యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించి భారత సైనికులను రెచ్చగొట్టుచున్నది; మరొక వైపున తన ప్రచార యంత్రాంగము సహాయముతో పాకిస్తాన్ భారత దేశానికి వ్యతిరేకముగా పెద్దయెత్తున తీవ్రమైన విద్వేష ప్రచారము జరుపుచున్నది. మొన్న ఆగస్టు పదునాలుగవ తేదీన స్వాతంత్ర్య దినోత్సవము సందర్భమున పాకిస్తాన్ ప్రభుత్వము "పొరుగుదేశాలతో పాకిస్తాన్ సంబంధాలు" అను పేరిట ఒక సమీక్షను ప్రకటించినది. ఈ సమీక్షలో పాకిస్తాన్ పాలకులు తమ పొరుగు దేశాలతో తమకున్న సంబంధాలను గూర్చి నివేదికలు సమర్పించినారు. అయినప్పటికిని ఐక్యరాజ్య సమితికిగాని, భద్రతా సమితికిగాని యీవిషయములో చీమ కుట్టినట్లుగూడ లేదు.

ఐక్యరాజ్య సమితి పరిశీలకులు నివేదికలను లెక్క చేయకుండా పాకిస్తాన్ సైనికులు యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించుచునే యున్నారు. ఒకవైపున పాకిస్తాన్ యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించి భారత సైనికులను రెచ్చగొట్టుచున్నది; మరొక వైపున తన ప్రచార యంత్రాంగము సహాయముతో పాకిస్తాన్ భారత దేశానికి వ్యతిరేకముగా పెద్దయెత్తున తీవ్రమైన విద్వేష ప్రచారము జరుపుచున్నది. మొన్న ఆగస్టు పదునాలుగవ తేదీన స్వాతంత్ర్య దినోత్సవము సందర్భమున పాకిస్తాన్ ప్రభుత్వము "పొరుగుదేశాలతో పాకిస్తాన్ సంబంధాలు" అను పేరిట ఒక సమీక్షను ప్రకటించినది. ఈ సమీక్షలో పాకిస్తాన్ పాలకులు తమ పొరుగు దేశాలతో తమకున్న సంబంధాలను గూర్చి నివేదికలు సమర్పించినారు.

చాల అభ్యంతరకరమైన సమీక్ష

భారతదేశానికి యే పొరుగు దేశముతో గూడ సత్సంబంధాలు లేవని, పాకిస్తాన్‌కు మాత్రము భారతదేశముతప్ప మిగిలిన ప్రతి వొక పొరుగు దేశముతోను సత్సంబంధాలున్నవని, యిందువలన భారత దేశపు విధానాలు యెంత "అక్రమమైనవో" స్పష్టమగుచున్నదని "పొరుగు దేశాలతో పాకిస్తాన్ సంబంధాలు" అను సమీక్షలో పాకిస్తాన్ పాలకులు ప్రపంచానికి నచ్చచెప్ప ప్రయత్నించినారు. ఒక వైపున భారత దేశము మీద లేనిపోని ఆరోపణలు చేయుచు మరొక వైపున యిదే సమీక్షలో పాకిస్తాన్ పాలకులు కమ్యూనిస్టు చైనాకు తమకుమధ్య పెంపొందుచున్న స్నేహాన్ని వివరించినారు. ఈ విషయాలన్నిటిని గమనించినచో పాకిస్తాన్ పాలకుల మొండివైఖరిలో యేమాత్రము మార్పు రాలేదని, పాకిస్తాన్ పాలకులకు శాంతియుత పరిష్కారాలలోగాని, భారత దేశముతో స్నేహపూర్వక సంబంధాలలోగాని విశ్వాసము లేదనివిశదము కాగలదు. వాస్తవిక విషయాలను గమనించకుండా పాకిస్తాన్‌తో సంప్రదింపులకు అనవసరమైన ఉత్సుకతను చూపడములో అర్థములేదని చెప్పక తప్పదు. ఇట్టి పరిస్థితులలో మన దేశపు గౌరవ మర్యాదలకు అనుగుణముగా పాకిస్తాన్‌తో పరిష్కారము కుదురగలదని భావించుటకు ఆధారాలు కనుపించడము లేదు. అందువలన పాకిస్తాన్‌కు సుహృద్భావ ప్రతినిధి వర్గాలను తీసుకొని పోతున్నవారు, సంప్రదింపులకు అమితోత్సాహాన్ని చూపుచున్నవారు పొంచియున్న ప్రమాదాన్ని గుర్తించవలసి యుండును.

బోయినపల్లిలో ఘోర హత్య

18 మంది అరెస్టు

(గోలకొండపత్రిక విలేఖరి)

భువనగిరి, ఆగస్టు 18

భువనగిరి తాలూకాలోని బోయినపల్లి గ్రామంలో కలరావ్యాధి వ్యాపించినందున ఆ గ్రామప్రజలు భయభ్రాంతులై, లింగాడి గన్నఅనువానిని పట్టుకొని "నీవు మాకు మంత్రాలు చేయుచున్నావని" వానిని హత్యచేసి బొందపెట్టినారని తెలుస్తున్నది.

ఈ హత్యచేసిన సంఘటన తుర్కపల్లి పోలీసువారలకు తెలియగానే భువనగిరినుండి ఆర్. డి. ఓ. పోలీసు డివైయస్. పి. సర్కిల్ ఇనిస్పెక్టరు శ్రీ కొమారి మెడికల్ ఆఫీసర్లతో సహా హత్యజరిగిన ప్రదేశమునకు వెళ్ళి పూడ్చిన శవమును వెలువకుతీసివంచనామ మరియు శవపరీక్షచేసి, హత్యకు సంబంధించిన 18 మంది వ్యక్తులను అరెస్టుచేసి పోలీసువారు కేసును విచారించుచున్నట్లు తెలుస్తున్నది.

సెప్టెంబరు 6 కన్న ముందుగానే నాగులతో యుద్ధవిరమణ

న్యూఢిల్లీ, ఆగస్టు 18

నాగరాష్ట్రంలో యుద్ధవిరమణకు నిర్ణయింపబడిన సెప్టెంబరు 6వ తేదీ గడువు రెండు ముడుదినాలు ముందు కే జరుగవచ్చునని తెలుస్తున్నది.

తమకు 15 దినాల గడువు అవసరమని నాగవిద్రోహ నాయకులు కోరినందున సెప్టెంబరు 6 నిర్ణయమైంది.

కేంద్రంతో చర్చలకై అన్నివర్గములనూ నాగ విద్రోహులు అంగీకరించినదీ తెలిసినదీ స్పష్టంగా తెలియదుగాని రాజీబృందంమాత్రం ప్రధానాంశాలను విప్లవనాయకులు ఒప్పుకున్నట్లు భావిస్తున్నది.

సెప్టెంబరు 6న ప్రభుత్వం నాగ విద్రోహులపై చర్యలను నిలుపుచేయదలచినట్లు కానిపించిన ప్రకటనను వైర్‌లెస్ సెట్లు ఉన్నందున నాగవిప్లవకారులు వినేఉంటారని భావించబడుతున్నది.

17 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

చుడిబజారు భ్రాంతి వార్తాలయము

చుడిబజారు వీధిలో స్వాతంత్ర్య దినోత్సవము సందర్భమున శ్రీ శివప్రసాదు, జండావందనము చేసి స్వాతంత్ర్యదినోత్సవ ప్రాధాన్యం గూర్చి ఉపన్యసించినారు. శ్రీ యం. వి. రామస్వామి, శ్రీ శేఖబురాహ నొట్టిక్, ఉపన్యసించినారు, శ్రీ వి. సందేశ్వరరావు, పైవారుఅందరికి పుష్పహారములు అర్పించారు. శ్రీ యు. రాజయ్య వార్తాలయమునకు చందాయిచ్చిన దాతలకు మరియు ఈ కార్యక్రమము నడిపించిన బస్తీ నవయువకులకు కృతజ్ఞతాభివందనములు తెలిపిరి.

"జేనీటి విందులో నేటి కార్యక్రమము ముగిసినది.

మానవసేవా కేంద్రం

మానవసేవా కేంద్రము చుడిబజారులో ఆగస్టు 15వ దినోత్సవసందర్భమున శ్రీ శివప్రసాదు జండావందనం జరిపారు. శ్రీ ఎం. వి రామస్వామికూడ ఉపన్యసించిరి. శ్రీ జి. సత్యనారాయణ దన్యవాదాలతో జండావందనంయొక్క కార్యక్రమము ముగిసినది.

ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల అజంపుర

ఆగస్టు 15వ తేదీన ప్రభుత్వమాధ్యమిక పాఠశాల అజంపుర నెం.2లో శ్రీమతి ఖుదైజఅలంకున్ దిమీరి మున్సిపల్ కౌన్సిలర్ అధ్యక్షతలో స్వాతంత్ర్యోత్సవసభజరిగినది. ప్రభాతఫేరీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొనిరి. ఉదయము ప్రధానోపాధ్యాయులగు శ్రీ డి. రామారావుపతాకారోహణముగావించి స్వాతంత్ర్యోత్సవ సందేశము విద్యార్థులకిచ్చిరి. తరువాత తరగతి గదుల అలంకరణ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అధ్యక్షురాలు బహుమతుల నొసంగుచూ స్వాతంత్ర్యదిన ప్రాముఖ్యం మరియు విద్యార్థుల కర్తవ్యమును గురించి ప్రసంగించుచూ పాఠశాలయొక్క నిర్విరామకృషిని ప్రశంసించిరి.

శ్రీ రేవతీ విద్యానికేతనము

హైదరాబాద్ చిక్కడిపల్లిలోని శ్రీ రేవతీ విద్యానికేతనముట్యూటోరియల్ కాలేజీలో శ్రీ గంటలక్ష్మీనారాయణ, ప్రముఖకాంగ్రెసువారుల అధ్యక్షతన 15వ తేదీ సాయంత్రము సభజరిగినది. ప్రార్థనానంతరము కవులు శ్రీ మల్లాది కృష్ణశాస్త్రి, శ్రీ బాలాంత్రపు వీరరాజు శ్రీ డి. శ్రీరాములు ఉపన్యసించిరి. శ్రీ నెహ్రూగారి నిర్యాణమునకు సంతాపమును తెల్పుచూ, వారు గాంధీజీ పోత్సుడు చూపిన మార్గములననుసరింపవలెనని ఉద్బోధించారు.

జియా గూడా పాఠశాల

భారత అభ్యుదయ పాఠశాల జియాగూడాలో స్వాతంత్ర్యదినోత్సవము బ్రహ్మాండముగా జరుపుకున్నాము. శ్రీ పి. రామచందర్‌రావు పాఠశాల ఉపాధ్యాయుడు పతాకావిష్కరణముగావించారు.

తదుపరి శ్రీ యల్. నరసింగారావు సంభాషించినారు. శ్రీ జి. విఠల్ రావు, జి. ఆర్. నర్సింహారావు ప్రసంగించారు.

మధ్యాహ్నము బాలుర, బాలికల ఆటపోటీలు జరుపబడినవి.

సాయంత్రము "బాలసభ" కార్యక్రమములో బాలబాలికలు కథలు, పాటలు చెప్పించబడినవి-

చివరి భారతజాతీయ గీతము శ్రీ చిరంజీవి జె. నరిసింహారావు మరియు కుమారి చంద్రకళ పాడినారు.

దానితో సభా సమాప్తి అయినది.

వైశ్యహాస్టల్‌లో

హైదరాబాదు వైశ్య విద్యార్థి వసతిగృహములో శ్రీ కొత్తూరు సీతయ్య గుప్త యం. యల్. సి. అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవము జరుపబడెను. హైదరాబాదు వ్యాపారులు, పత్రికాసముఖులు శ్రీ దేవేంద్రయ్యశెట్టి పతాక వందనము సల్పిరి.

శ్రీ కొత్తూరిసీతయ్య గుప్త వసతిగృహ విద్యార్థులు జి. కుమారస్వామి, పి- టి- రామకృష్ణా, డి- సూర్యం, బి రమణకుమార్, ఆర్- నాగేశ్వరావు ఇతరులు పుపన్యసించిరి.

శ్రీ జూలూరి వీరేశలింగం అధ్యక్షత మానములతో కార్యక్రమము సమాప్తమయ్యెను.

.....

వ్రదంగి పారిశ్రామిక సహకార సంఘములో సంఘ అధ్యక్షులు శ్రీ నామోజు చందర్ చే స్వాతంత్ర్య దినోత్సవ సందేశము త్రివర్ణపతాకము ఎగురవేయగ, బాలురు జాతీయ గీతాలాపనతో ఉత్సవంలో సంఘసభ్యులు పురుషులు పాల్గొనిరి.

తాలూకా యెల్లారెడ్డిలో స్వాతంత్ర్యదినోత్సవం

(గోలకొండపత్రిక విలేఖరి)

యల్లారెడ్డి, ఆగస్టు 17

17వ స్వాతంత్ర్యదినోత్సవ సందర్భమున వర్తకసంఘం తాలూకా యెల్లారెడ్డి అమిత ఉత్సాహంతో యీ క్రింది విధంగా జరిపిరి- ఉదయం 6 గంటలకు ప్రభాతఫేరీ జరిపిరి- 8 గంటలకు శ్రీ మరుమాల విశ్వనాథం అధ్యక్షులవారు పతాకారోహణ చేసిరి. అందులో స్థానిక విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనిరి- సాయంకాలం 4 గంటలకు వర్తకులందరు సమావేశమై శ్రీ యం. విశ్వనాథం అధ్యక్షతలో శ్రీ జి భద్రయ్యగుప్త జనరల్ సెక్రటరీగారు భారతదేశపు స్వాతంత్ర్యమునకు పూర్వముగల స్థితులను నేటిఅభివృద్ధిని గూర్చి తెలుపుచూ చైనాపాక్ దుర్భర్యలను వివరించుచూ ప్రస్తుతం మనదేశంలో ఏర్పడిన ఆహార సమస్యను దేశప్రజలందరు సమైక్యతతో ఎదుర్కొనుటఅత్యవసరంఅని ఉద్బోధించిరి- శ్రీ పి-పోశెట్టిగారు ఈ దినము ప్రాముఖ్యమును గూర్చి తెలుపుచూ నెహ్రూగారు లేని లోటును వివరించిరి. తర్వాత శ్రీ జి. వెంకటరాంకోశాధిపతి శ్రీ వి పి. నాథ్ మరియు శ్రీ వి. పి. రెడ్డిగారలు భారతదేశ అభివృద్ధివై నెహ్రూలేని లోటుపై ఉపన్యసించిరి. శ్రీ యస్. లక్ష్మాగౌడు టి.సిసి. అధ్యక్షులుగారు ప్రజలు ప్రభుత్వముతో సహకరించవలయునని ఉపన్యసించిరి- శ్రీ పి-పోశెట్టిగారి కృతజ్ఞతలతో సమావేశం ముగించిరి. పిదప అల్పాహారవిందు జరిగి సాయంత్రము 8 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలాపములు జరిగినవి.

స్థానిక ప్రభుత్వ కార్యాలయములయందు స్థానిక సంస్థలు సంఘము అతి వైభవముగా ఉత్సవము జరిపిరి. శ్రీ చంద్రు తహసిల్దారుగారు తహసిలు కార్యాలయముపై శ్రీ కె. బి. యల్ నర్సింహారావ్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ గారుకోర్టుకార్యాలయముపై పతాకమును ఎగుంవేసిరి. సాయంత్రము 5 గంటలకు ఉన్నత పాఠశాల ఆవరణలో పబ్లిక్ మీటింగు జరుపబడెను. శ్రీ చంద్రప్ప తహసిల్దారుగారి సమావేశములో ప్రభుత్వఉద్యోగులు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనిరి. ఇందులో శ్రీ యాకూబ్ పరీఫ్, శ్రీ సుబ్బారావు, శ్రీ యస్. లక్ష్మాగౌడ్ మొదలగువారు ఉపన్యసించిరి శ్రీ పి. పోశెట్టిగారు 17 సంవత్సరములలో దేశము అభివృద్ధి జరిగిన విధమును దేశాభివృద్ధి గమ్యస్థానము చేరుటకు నాయకులు ప్రజలు కృషిచేసిన దేశాభివృద్ధియే గాకుండ మనము నెహ్రూగారివ్రాలోధములనుపాటించినవారము గాగలమని అన్నారు నెహ్రూగారి ఆత్మకు శాంతిని కలుగజేసినవారము గాగలమని చెప్పిరి. శ్రీ వెంకటరాంరెడ్డి ఎం. ఎల్. ఏ. గారు దేశాభివృద్ధి పి విద్యార్థులపై ఆధారపడి యున్నవారు క్రమశిక్షణకు లోబడిన తమ భవిష్యతలను నిర్వహించుదురని ఉపన్యసించిరి. శ్రీ మైహిసన్ గారుకూడ ఈ డుయొక్క గొప్పతనమునుగూర్చి వివరించిరి. ఆఖరులో అధ్యక్షులు స్వాతంత్ర్య దినముయొక్క గొప్పతనమును గూర్చి తెలిపిరి. కృజ్ఞతలతో సమావేశము సమాప్తం అగను. రాత్రి స్కూలు ఆవరణలో విద్యార్థులు యీ దినముకు సంబంధించినసాంస్కృతిక కార్యక్రమము జరిపిరి.

దామరబేడులో

సంగారెడ్డి తాలూకా దామరబేడు గ్రామంలో 15వ ఆగస్టు 1964వ 17వ స్వాతంత్ర్య దినోత్సవం అతివైభవంగా జరుపబడిన. గ్రామప్రాథమిక పాఠశాలను రంగురంగుల కాగితములతో అలంకరించి ఉదయం విద్యార్థులు ఉపాధ్యాయుల మరియు పురప్రజలుకలిసి మంగళవాద్యాలతో ఊరేగింపు జరిపారు శ్రీ బసప్ప సర్పంచ్ చే పతాకావిష్కరణ గావించబడెను. ఆ సందర్భముగ శ్రీ అనంతరావు జోషి మరియు శ్రీ మెగుప్ప ఉపన్యసించిరి.

హైస్కూలులో ఉత్తీర్ణులయిన వారికి శ్రీ అనంతరావు ప్రమాణ పత్రములనుపంచారు.

దేవమ్మనాగవరంలో

దేవమ్మనాగవరంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు కలసి ప్రభాతఫేరి, ఊరేగింపు జరిపిరి. శ్రీ వి. రాజకృష్ణారెడ్డి సర్పంచ్ పతాకావిష్కరణ జరిపిరి. శ్రీ వి. లక్ష్మారెడ్డి ప్రధానోపాధ్యాయులు, మరియు గ్రామప్రముఖులు ఉపన్యసించిరి. శ్రీ వి. రాంరెడ్డి అటలు ఆడించిరి గెలిచినవారికి శ్రీ వి. రామకృష్ణారెడ్డి బహుమతులు పంచిరి. శ్రీ యం. లక్ష్మీనర్సయ్య కృతజ్ఞతలతో కార్యక్రమం సమాప్తమైనది.

జడ్‌చర్ల కళాశాలలో

స్థానిక కళాశాలలో స్వాతంత్ర్య దినమహోత్సవం వైభవోపేతముగా జరిగినది. ప్రిన్సిపాల్ శ్రీ బి.లక్ష్మణ పతాకావిష్కరణం గావించారు.

శ్రీ లక్ష్మణస్వామి అధ్యక్షతన సభ జరిగింది. విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ ఓ ప్రకాశ్ అధ్యక్ష ఉపన్యాసకులకు స్వాగతము పల్కినారు. "మనము-మన జాతీయత" అనే అంశాన్ని గురించి శ్రీ లక్ష్మణస్వామి "శ్రీ నెహ్రూ అడుగుజాడల్లో" అనే విషయాన్ని గురించి కళాశాల ఆంగ్లోపన్యాసకులు శ్రీ జి. లక్ష్మీనారాయణ ప్రసంగించారు. తర్వాత ఆంధ్రోపన్యాసకులైన శ్రీ జి. విద్యాసాగర్ "స్వాతంత్ర్య గీతి" కవితాపఠనం చేశారు. విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ సి వి. సుబ్బారెడ్డి వందనసమర్పణతో సభ జయప్రదముగా ముగిసినది.

సభానంతరం కళాశాల పాలక వర్గ ఉపాధ్యక్షులు శ్రీ కలకొండ బాలకిష్టయ్య విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టారు.

గొల్లపల్లి గ్రామంలో

గొల్లపల్లి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవము వైభవముగా జరిగినది. ఈసందర్భముగా ఉదయము పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు గ్రామప్రజలు గ్రామ వీధులలో ఊరేగింపు జరిపారు.

గ్రామ సహకార పరపతి సంఘ కార్యదర్శి శ్రీ పెంటయ్య పాఠశాల ముందు పతాకారోహణ గావింపబడినది. ఈ ఉత్సవములో గ్రామస్థులు ఉత్సాహముతో పాల్గొన్నారు.

పర్యవేక్షోపాధ్యాయులగు శ్రీ దేవునూరి రాజేశ్వరరావు ప్రసంగిస్తూతమ పిల్లలను క్రమముగా బడికి పంపి పాఠశాల అభివృద్ధికి, గ్రామాభివృద్ధికి తద్వారా దేశాభివృద్ధికి తోడ్పడవలసినదిగా గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు. స్వర్గీయ శ్రీ నెహ్రూకు జోహార్లర్పించారు.

కర్నూలు పట్టణంలో

"భారత దేశమే పండిత నెహ్రూ; నెహ్రూయే భారత దేశమని; స్వర్గీయ నెహ్రూ పునాదులు వేసిన ప్రాజెక్టులు పర్యవేక్షణలను క్రమముగా సఫలంలో పూర్తి చేయవలసినబాధ్యతకలదని నేడు ప్రతిజ్ఞ చేసినప్పుడే నెహ్రూకు ఆత్మ శాంతికలుగుతుందని" ఈనెల 15వ జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో ఏర్పాటు చేసినబహిర గనభలో పలువురువ్యక్తం చేశారు.

ఉదయమే జిల్లాకాంగ్రెసుకార్యాలయంపై శ్రీ ప్యావలి యల్లమజాతీయ జండాను ఎగురవేశారు.

తర్వాత పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య అధ్యక్షతన జరిగింది. ఆహార ధాన్యాల అధిక ధరలను గురించి ప్రభుత్వము తగుప్రతిపత్తిపరిహారాలని చాలమంది మాట్లాడినారు. శ్రీ యుతులు నజీముద్దీన్; ఎం. హనుమన్నప్ప; వి.ఎస్, కృష్ణమూర్తి వై. వి. సుబ్బయ్యనాయుడు యింకా తదితరులు మాట్లాడినారు.

భువనగిరి విశ్వకర్మ హాస్టల్ లో

విశ్వకర్మ హాస్టల్‌లో 15వ తేదీ ఉదయం నాయెబు తహసీల్‌దార్ చే త్రివర్ణపతాకావిష్కరణ జరుపబడెను. విద్యార్థులు జాతీయగీతముపాడిరి. ఉత్సవములో సంఘ సభ్యులు ప్రముఖులు, విద్యార్థులు పాల్గొని స్వాతంత్ర్యదినోత్సవము జయప్రదమొనర్చిరి. కార్యదర్శి కె. వెంకటాచారి కృతజ్ఞతాభివందనములు తెల్పిరి. తదుపరి తేనీటివిందు జరుపబడెను. విద్యార్థులందరికి తీపి పదార్థములు పంచబడెను.

లింగంపేట

ఎల్లారెడ్డి తాలూకా లింగంపేట గ్రామములో 15వ ఆగస్టున 17వ స్వాతంత్ర్యదినోత్సవము శ్రీ చేపూరి అంజయ్య అధ్యక్షతన వైభవముగా జరుపబడినది. ఉదయము ప్రభాతఫేరీ, జండావందనము జరిగినయినది. గ్రామపెద్దలు మనదేశ స్వాతంత్ర్య సాధనకు నాయకులు పడిన అష్టకష్టాలను వివరించారు. శ్రీ మొహినొద్దీన్ ఖాన్ మాట్లాడుతూ చైనీయుల దురాక్రమణను ఎదుర్కొని మన స్వాతంత్ర్యమును పరిరక్షించుకొనవలయునని ఉద్బోధించారు.

బేసిక్ పాఠశాల రామకృష్ణాపురం

ప్రధానోపాధ్యాయులు శ్రీ రామకృష్ణమూర్తి అధ్యక్షతను ఉపాధ్యాయులు, విద్యార్థులు సమావేశము జరిపినారు. జాతీయ పతాకము ప్రధానోపాధ్యాయులు ఎగురవేయగా జాతీయగీతము ఆలపించుట జరిగినది. ఈసమావేశములో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రసంగించారు. విద్యార్థినులు జాతీయగీతములు పాడినారు- శ్రీ లక్ష్మణ్ జీ ఉపన్యసిస్తూ నెహ్రూ మరణమునకు సంతాపమును తెలిపుచ్చి దేశ స్వాతంత్ర్య సమరములో ప్రాణత్యాగ మొనర్చిన దేశభక్తులగూర్చి ప్రసంగించిరి. శ్రీ నారాయణరెడ్డి తదితరులు కూడ ఈ సందర్భంలో మాట్లాడిన వారిలో ఉన్నారు

భువనగిరి సంజీవనగర్ కాలనీలో

సంజీవనగర్ కాలనీలో జాతీయ హాట్స్ యూనియన్ వారు 17 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భముగా కాలనీ చక్కగా అలంకరించుకొనిరి. జాతీయ పతాకమును హర్షధ్వానాల మధ్య హాట్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ డి. పాపయ్య ఆవిష్కరించిరి.

ఇతర ప్రాంతాలలో

భువనగిరి పట్టణ ప్రజానీకము 15వ ఆగస్టునాడు తెల్లవారు జామున ప్రతి వార్డులో ప్రతి గృహములో రంగు రంగులతో, వచ్చని మామిడాకుల తోరణాలతో చక్కగా అలంకరించుకొని 17 వ స్వాతంత్ర్య దినోత్సవము జరుపుకొనిరి తమ తమ గృహములపై జాతీయ జెండాలు ఎగుర వేసుకున్నారు వివిధ రాజకీయ సంస్థల భవనములపై, ప్రభుత్వ కార్యాలయములపై, సహకారసంఘాలపై జాతీయ కార్మిక సంఘాలు, వర్తకసంఘం భవనాలపై, రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు, గ్రామ పంచాయతి సమితి, పురపాలక సంఘ కార్యాలయాలపై మండల కాంగ్రెస్ భవనము పై జాతీయ పతాకములను ఆయా సంస్థల అధ్యక్షులు ఆవిష్కరించారు. ఆయా పాఠశాలల విద్యార్థులు ప్రభాత్ ఫేరీలు జరుపుకొని, పాఠశాల మైదానములో బాలభటుల విన్యాసాలతో జెండా వందనము జరిపారు. సాయంకాలం హైయ్యర్ సెకండరీ పాఠశాలలో వివిధ వినోద క్రీడలు నాట్యప్రదర్శనం ఏర్పాటు చేయబడినవి.

వర్తక సంఘం ఆధ్వర్యాన మహాలక్ష్మి ధర్మశాలలో 200 మంది బీద ప్రజలకు అన్నదానం చేయబడినది. మునిసిపల్ కార్యాలయము నుండి అసుపత్రి రోగులకు, ఖైదీలకు పండ్లు ఫలములు అందించారు. హనుమాన్ వార్డులో 50 మంది యువజనులు ఏకశిలాదుర్గమునైన జాతీయ త్రివర్ణ

నేత్రనిధి - కనుగుడ్లచేర్పు

భారతదేశములో గుడ్డితనానికి ముఖ్యమైన కారణము కంటిపాప కలుషితము కావడమే, మశూచివల్లా కనుగుడ్లకు గాయాలు తగలడంవల్లా, కంటిజబ్బులకు తగిన చికిత్స చేయించనపోవడమువల్లా చాలావరకు కంటిపాపలు కలుషితం అవుతూ ఉంటాయి కంటిపాప కలుషితమైన స్థాయినిబట్టి - అంటే ఎక్కువగా కలుషితమైతే పూర్తి అంధత్వమూ, కొద్దిగా కలుషితమైతే మసక దృష్టి - దృష్టిలోపము సంక్రమిస్తుంటుంది.

కంటిపాపల చేర్పు - కంటిపాపలు కలుషితమైన కారణముగా సంక్రమించిన దృష్టి లోపాన్ని కొత్త కంటి గ్రుడ్లను అతికించడముద్వారా తొలగించవచ్చు పాడైపోయిన కనుగ్రుడ్లు స్థానే దానము చేసిన వారి స్వచ్ఛమైన కనుగుడ్లు తేలిక శస్త్రచికిత్స ద్వారా అతికించడమువల్ల అవ్యక్తికి పునర్దృష్టి లభిస్తుంది. జంతువులకనుగ్రుడ్లు మనుష్యులకు (హెటరోగ్రాఫ్టు) మనుష్యులకు కనుగ్రుడ్లు మనుష్యులకు (హోమోగ్రాఫ్టు) అతికించవచ్చు వీటిలో హోమోగ్రాఫ్టు విజయవంతమైంది. ఇంతవరకు మనుష్యుల కనుగ్రుడ్లకు జంతువుల కనుగుడ్లు పనీ సరిగ్గా అతకడానికి సరిపోలేదు. ఆ ప్రయత్నాలు పరిశోధనలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

గత 1 సంవత్సరాలకు పూర్వం నుంచీ ఈ విధముగా కంటిగుడ్ల చేర్పు జరుగుతూనే ఉంది. ఇటీవలే - 30, 40 ఏళ్లుగానే - ఈ కార్యక్రమము పటిష్టమైన పునాదులపై అమలు జరుగుతున్నది.

ఆంధ్రప్రదేశ్ కనుగుడ్ల చేర్పు చట్టము: తమ కనుగుడ్లను తమ మరణానంతరము వైద్యము నిమిత్తం ఉపయోగించేందుకుగాను దానము చేసిన వ్యక్తుల శరీరాలనుండీ, ఊరూ పేరూ లేని మృతకళేబరాలనుండీ కనుగ్రుడ్లను తీయడానికి అధికారమిస్తూ ఆంధ్రప్రదేశ్ విధానసభ 1963 డిసెంబరులో కనుగుడ్ల చేర్పు చట్టాన్ని ఆమోదించింది.

నేత్ర నిధులను ప్రారంభించేందుకు విశాఖపట్టణం, వరంగల్లు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, తిరుపతులలో ప్రాంతీయ కేంద్రాలనూ రాష్ట్ర స్థాయిలో దీనిని హైదరాబాదులోని నేత్రనిధి కంటి వైద్యశాలలోనూ ఏర్పాటు చేయాలని ప్రభుత్వము తలపెట్టింది.

నేత్ర దానాలు

మన దేశములో విజయవంతముగా నడుస్తున్న నిధిని నిర్వహించడానికి తగినంతమంది దాతలు లేరు. ప్రస్తుతము, మరణానంతరం ఆరు గంటలలోపుగా లభించిన కంటిగ్రుడ్లనే అతికించడానికి వీలుంది. ఈలాటి కనుగ్రుడ్లు జనరల్ హాస్పటలులలో చనిపోయిన వారి నుండి మాత్రమే లభించడానికి అవకాశం ఉంది. ఈ సంఖ్య అతి స్వల్పం. కాని యీ లోటును భర్తీచేయాలంటే తమ మరణానంతరం కనుగ్రుడ్లను స్వచ్ఛందంగా ఇచ్చే దాతలు కావాలి. కాని ఇప్పటివరకూ ఆ విధంగా లభించే కనుగుడ్లు చాలా తక్కువగానే ఉన్నాయి. ప్రజలు విద్యావంతులు కాకపోవడం, వారిలో మత సంబంధమైన, సాంఘికమైన భావాలు ప్రగాఢంగా నాటుకుపోయి ఉండడం ఇందుకు ఒక కారణం అనవచ్చు.

నేత్ర నిధికి దానముగా వచ్చే కనుగ్రుడ్లకు, కనుగ్రుడ్ల చేర్పు చట్టం వ్యాయప్రకారం అనుమతిస్తున్నది. చనిపోయిన వ్యక్తికిగాని, అతని బంధువులకుగాని ఏ విధంగానూ ఉపయోగపడని కనుగుడ్లు, గ్రుడ్డివానికి ఎంతగానో ఉపయోగిస్తాయి. ఆ గుడ్డివాడు తిరిగి లోకాన్ని చూడడానికి, అతని వొక పురుషునిగా లోకంలో ప్రతిష్ఠించడానికి కారణమౌతాయి.

తన మరణానంతరం తన కంటి గ్రుడ్లను తీసి ఎవరైనా అంధునికి వేయడానికి తన జీవిత కాలంలో వీలు నామా పత్రాన్ని కోరడం ద్వారా కానీ లేక మరణ సమయంలో ఒకరిద్దరు సాక్షుల సమక్షంలో యీ ఉద్దేశాన్ని వ్యక్తీకరించడం ద్వారా కానీ నేత్రదానం చేయవచ్చు. మరణించిన వ్యక్తి కాలూకు వారు కూడా తన బంధువు మృతదేహం నుంచి కనుగుడ్లు తీయడానికి లిఖిత పూర్వకంగా అనుమతించవచ్చు. ఈ విధంగా ఇచ్చే దానాలకు ఉచితంగా సమర్పించవలసి ఉంటుంది కనుగుడ్లను దానం చేయడానికి కానీ స్వీకరించడానికి కానీ ఫీజు ఉండదు.

ఈ విషయంలో జ్ఞప్తికుంచుకోవలసిన ముఖ్య విషయమేమంటే వ్యక్తి మరణించిన ఆరుగంటలలోగా అతని గ్రుడ్లు తీయవలసి ఉంటుంది. అప్పుడే అవి ఉపయోగపడుతాయి.

నగరంలో దిక్కులేని వ్యక్తి ఎవరైనా మరణించినప్పుడు ఆ అనుపత్రి సూపరింటెండెంటు యీ వార్తను తెలియ జేయగానే సరోజినీదేవి కంటి ఆసుపత్రి వైద్యాధికారి ఆ ఆసుపత్రికి వెళ్ళి నేత్రనిధిలో ఉపయోగించే నిమిత్తం అతని కనుగుడ్లు తీస్తారు.

పర్జల అపోహ

ప్రజలలో వున్న ఒక అపోహను తొలగించవలసిన అవసరం ఉంది. గాయంవల్ల కానీ, వ్యాధివల్ల కానీ కండ్లు పూర్తిగా పోయిన వారికి లేదా గ్రుడ్లు గుంజుకుపోయిన వారికి కండ్లు పూర్తిగా వేయడానికి సాధ్యమవుతుందా అని నేత్రాలు కోల్పోయిన వారి బంధువులు మమ్ములను తరుచుగా అడుగుతూ ఉంటారు. ఇది ఎంత మాత్రం సాధ్యం కాదు. కంటిలోని మిగతా భాగాలన్నీ సరిగా ఆరోగ్యముగా ఉండి కంటిపాప మాత్రమే చెడిపోయినప్పుడు ఇతర వ్యక్తి కంటిపాపనువేసి తిరిగి దృష్టి కలిగించడానికి వీలుపడుతుంది. వ్యాధి ముదిరిన లేదా పూర్తిగా చెడిపోయిన కన్నులకు గ్రుడ్లువేయడానికి సాధ్యపడదు.

విజ్ఞప్తి: హైదరాబాదులోని సరోజినీదేవి ఆసుపత్రిలో ఇప్పటివరకు సుమారు 50 మందికి కనుగుడ్లు వేయడము జరిగింది. ఈ ప్రక్రియ జరుపవలసిన రోగులు చాలామంది ఉన్నారు. ఐతే నేత్రదాతల కొరత ముఖ్య సమస్యగా ఉంది. మరణానంతరము తమ కండ్లు దానము చేయడానికి విరివిగా ప్రజలు ముందుకు వచ్చినట్లయితే అంధులైన అనేకమంది మన సోదరీ సోదరులకు తిరిగి దృష్టి ప్రసాదించగలుగుతాము.

కాబట్టి ఈ సత్కార్యానికై సరోజినీదేవి కంటి ఆసుపత్రిలోని నేత్ర నిధికి ఉదారముగా తమ కండ్లు దానం చేయవలసిందిగా మన రాష్ట్ర ప్రజలకు మేము హృదయ పూర్వకముగా విజ్ఞప్తి చేస్తున్నాము.

ఒక రూపాయికి ఒరిస్సా ముఖ్యమంత్రి ఆస్తి అమ్మకం

కటక్, ఆగస్టు 18

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్ మిత్రా భారతదేశపు ఏ పౌరునికైనా తమ ఆస్తి అప్పులను ఒకే ఒక రూపాయికి విక్రయించ దలుస్తున్నామని నేడు ఒక ప్రకటన చేశారు.

కొన్ని వార్తా పత్రికలలో ఒరిస్సా ముఖ్యమంత్రి అతని భార్య అక్రమ విధానాలవల్ల ఒకటు, కోట్లరూపాయలఆస్తిని ఆర్జించారని ప్రచారం జరిగిందని తాము తమకున్న ఆస్తి పాస్తులనంతా ఒకే ఒక రూపాయికి ఎవరికైనా అమ్మదలుస్తున్నందున ఈ వార్తను గూడా అదే విధంగా ప్రచారం చేయాలని కోరారు శ్రీ బిరేన్ మిత్రా.

ఎవరైనా ఈ ఆస్తిని ఒక రూపాయికి కొనుక్కొని లక్షలు కోట్ల విలువగల ఈ భారం నుండి తమను విముక్తం చేయాలని ఒరిస్సాముఖ్యమంత్రి తెలిపారు.

—....

కామన్‌వెల్తు విద్యా మంత్రుల సభ

అట్టావాకు శ్రీ చాగ్లా ప్రయాణం

బొంబాయి, ఆగస్టు 18

అట్టావాలో ఈనెల 21వ తేదిన ప్రారంభమయ్యే కామన్వెల్తు విద్యామంత్రుల సమావేశంలో పాల్గొనేందుకయి నేటి ఉదయం కేంద్ర విద్యామంత్రి ఎం.సి. చాగ్లా లండన్‌కు ప్రయాణమై వెళ్లారు. ఈ కామన్వెల్తు విద్యామంత్రుల సమావేశములో ఉపాధ్యాయుల శిక్షణ, శాస్త్రీయ విషయాల బోధన, పాఠ్యప్రణాళిక గూర్చి చర్చలు జరుగుతాయి.

మన్ను - మిన్నులు

మట్టిపై తిరుగాడు వారలకు మిన్నుపై కెగురుట ఒకప్పుడు ఆకాశకుసుమమే యైయుండవచ్చు. లేదా దేవ గంధర్వులకే సాధ్యమై యుండవచ్చు గాని నేడు ఆకాశ గమనమంటే అందరికిని అరచేతి పండన్న అతిశయోక్తి యేమీ లేదు. నాలుగు అణాలు చెల్లించగలిగిన చాలు ఆకాశ వీధిలో మైలుదూరమైన ఎగరవచ్చు విమానయాత్రలో ఒక మనిషికి ఇంత కంటె ఎక్కువ ఖర్చుబడదు

ఉదయం ఆరు గాలు గంటకు ఢిల్లీ పాలం విమానాశ్రయము నుండి మా విమానము భూమిని వదలెను. కనుచెప్పాటులోనే నేలపై ప్రాకులాడు మేము సరోలోక దేవతలమై పోతిమి. నిజంగా దేవతలమే. దేవునిముందు పీడిత మానవుడు ఎంత మొరపెట్టినా ఆ దేవుడు ఏమీ అనడుగా! ఆ దేవుడు రాతి గుడిలో కాస గూడ ఒకరాయిగానే కదా నిలిచియుండునది! మన మొరవాడు ఆలకించునా? ఆ రాతి కండ్లలో కనికరమేమైనా పుట్టునా? మానవుని దీనాలాపములచే వాని మనస్సుకరగునా? అంతావట్టిభ్రమయే కదా!

మేముఇంకను ఢిల్లీపాలిమేరలన్నా దాటులేదు. నాలుగు దిశలను దాటకున్నా అయిదో హద్దు అనగా ఢిల్లీ ఎత్తులోనే ఎగురుచుంటిమి. కాని ఆ వేనవేలు పురాతన నగరపు ఎత్తును అందజాలకుంటిమి. మేము కొంత ఎత్తయిన మాత్రానే పాత ఢిల్లీ ఫిరోజుషా కోట్లాలోని విశాలపు అశోక స్తంభము మా కంటికి ఒక చిన్న గుడారపు వెదురు బొంగులా అగుపడుతుండెను. పృథ్వీరాజు పాత దుర్గము దగ్గర నిలుచున్న ఆ "కుతుబ్ మీనార్" కూడ చిన్నికిల్లీ మాదిరిఉంది. కొత్తఢిల్లీలోని పెద్ద పెద్ద శాలోనీలు (వాడలు) పిల్లల బొమ్మరిండ్లుగా తోచుతుండెడివి. మా బోటి వారికే కొన్ని క్షణములలోనే ఇంత మార్పు వస్తుండ, మాలో కొందరు బాహుబలి ముసేతనో, బుద్ధిబలముచేతనో, చాకచక్యముల వల్లనో పెద్దవారైపోతే వాళ్ళకు మనమందరము యేకొరగాని వాళ్ళలా లోచిన ఆశ్చర్యమెందుకు పొందాలె మనము?

స్వర్గీయసుఖముల విషయము స్వర్గీయులకే తెలుసు. కాని ఆకాశ విధిన అపురూపమైన అప్సరసలే మీసేవకు రాండు-వారి సన్నసన్నని ప్రేళ్ళు మీచెవులలో దూదులు నింపును. మీరు వ్యర్థపు మొరలాలకింప గూడదు సుమా! వారు కిటికీల తెరలుకూడ త్రిప్పి వేతురు. మీరు క్రిందివారి భీభత్స దృశ్యమును చూడరాదు. వారి మెలికెలు తిరుగు మనికట్లు మీ పడుములు కట్టి బంధించును. మీరు మీ ఆసనములపై కదలక మెదలక దిట్టముగా కూర్చుండాలి. మీ మనస్సుకు చీకాకు కలగకుండ మీ మెదళ్ళపై తుంపురులు కిటికీ రంధ్రములు తెరచివేతురు. లాసిం జర్లచ్చా ద్వారా మీ చిరుదిండ్లు చెదరకుండ నడుపుదురు. మీముందు ఇడబడు ఆ అన్నపానాదులు చూడగానే ఘోర శాకాహారులకుకూడ మాంసాహారాలపై ఎవ్విళ్ళూరును.

పాపము ఈ అమాయకుడు మాత్రము ఆ మహాభాగ్యములకై నోచి పుట్టినవాడు కాడాయె - ఆకాశములోనుండి కూడ నా చూపులు కిటికీ గుండనేలను చరచుకునే నడుస్తూ ఉండె- "అల్లా" కాడు ఆకాశము వైపుచూచునని "కురాన్"లో చదివియుంటిని. కాని నేడు ఆ కాడు క్రిందివైపు వామనస్సును భూమి ఇరుసుతో గట్టిగా కట్టివేసినట్టే యుండె. నేను ఏ ధాన్యములో నిమగ్నుడనై యుంటినో, కాని పాపము ఆమె ఆ దేవకన్నియ - కాదు దివికన్నియ (హోలైస్) ఎంత సేపటి నుండి ప్రాధేయ పడుచుండెనో నాకు తెలియనే తెలియదు నా పైకాకపోయినా, ఆమెకై నీరైనన్ను నాగాధ నిదురనుండి గద్దించి మేలుకొలిపె నావెనుక నీటువాడు. అప్పుడుగా ఆమెనాముందు పెట్టిన తిండిపై తుళ్ళిపడితిని.

ఆకాశములోకూడ తిండి తిప్పాలా? అవి ఎక్కడనుండి వచ్చును అక్కడికి? ఏ భూమినుండి మనము పరుగిడి పారుచున్నామో, అదే భూమినుండి గదవి వచ్చేది. ఏ రైతులిడ్డను మనము ఆకాశమునుండి ఏ చీమ దోమనో అనుకుంటామో అదే రైతుగా మన తిండి కొరకు తిప్పలు పడుచున్నది. జన్మదాత భగవంతుడైతే అన్నదాత రైతు భగవంతుడు ఒకే ఒకసారి జన్మమిచ్చువది, జీవితమంతా అన్నము పెట్టువాడు నేలరైతు.

ఆనేల ఇప్పుడు మిట్టపల్లములుగాక మనుపుగా నుండును. పెద్దపెద్ద చేలు చిన్న చిన్న కూరమళ్లుగా గనిపించుచున్నవి. అచ్చటచ్చట పెద్ద పెద్ద గుట్టలు పర్వతాలు మధ్య మధ్య నదీ నదములతో పాపటలు తీర్చినపడుచును బోలియుండె. చెట్లు తీగలు చీరలు కొంగులుగాను, రంగు రంగుల పూలు పండ్లు రకరకాల పక్షులతో నిండియున్నట్లుండె ఆపూలోడి.

అరె, ఇదేమి అవస్థ! మన ఈ రమణీయమైన భూదేవిపై ఈనల్ల తెల్ల మచ్చ లేమిటి? ఇప్పుడేమైన మావిమానము బొగ్గుగనులు సున్నపు బట్టీలు కలిసి మెలిసి యుండు భూభాగముపై నెగురుచున్న దారి వింధ్య పర్వతములలో బొగ్గుగనులున్నట్లు వినలేదే? ఈ కీకారణ్యములలో సున్నపు బట్టీ లెక్కడివి? ఆ తెలిసినే! వర్షాకాలము కదా ఇపుడు వచ్చునది. అరేబియా సాగరము నుంచి లేచిన మబ్బులు ఢిల్లీవైపు దాడివెడలినవి. సముద్రపుటడుగు నుంచి లేచి హిమాలయ పర్వతముల క్రమ్ముకొన బోవుచున్నవి. హిమాలయపు తలలపై అడుగుభిడ దేశదేశాల నుండి తెల్ల వారి సైదళములు బయలు దేరినవి. వాటితో కొన ఈనల్లమబ్బులు ఉమ్మడిలినవి. ఈ మబ్బుల దెబ్బలకు కాశలేక ఆ సూర్యకిరణములు కూడ ఎక్కడివక్కడనే ఆగి భూమినిఅందజాలకున్నవి ఆమబ్బుల నీడనే నేను బొగ్గుగనులని భావించితిని. మరి ఆ తెల్ల మచ్చ లేమి? ఏ మబ్బుల మూలలో దాగి అక్కడక్కడ నేలవరకు చేరి ఎండబడిన దానినే సున్నపు బట్టీలనుకున్నాను. ఒకానొకసారి మూడు కాలాలలో వివాదం జరిగి వర్షాకాలమే అన్నిటికంటె గొప్పదని ఋజువైందట అట్టి వర్షాకాలపు మబ్బులను సూర్యుడు ఎదిరించజాలునా? చూస్తుండగానే మబ్బులు ఆకాశమునుండి క్రమ్ముకొనెను. భూమిని కూడ సర్వము చుట్టుకొనెను. భూమ్యాకాశములు మేఘావృతములు ఇపుడు క్రింద ఆకాశమే, మీద ఆకాశమే. ఈ ప్రపంచములో అన్నిటికంటె అడుగు భాగము సముద్రముది. అట్టి సముద్రమే ముక్కాలు ప్రపంచమును ఆక్రమించుకొనియున్నది. సముద్ర ప్రయాణములో ఎటు చూచిన అటు నీరే నీరు. దూరమున సముద్రాకాశములు కలిసి యున్నట్లు తోచినను ఆ రెంటిలో భేదము ఏర్పడదు. ఇప్పుడు ఈ ఆకాశ గమనంలో ఎటు చూచిన అటు ఆకాశమే ఆకాశము. భూమి పేరుకులేదు. గంటకు 250-300 మైళ్ల చొప్పున మావిమానము పోవుచున్నను ఈవైపు క్రింది ఆకాశములకు అంతు లేకుండా యుంది. విమానముపై భూప్రదక్షిణచేసిన ఒక వ్యక్తిని నేను ఒకసారి అడిగితే విమాన యాత్రలో అన్నిటికంటె రమ్యమైన దృశ్యము హిమాలయ పర్వతములని ఆయన అనియుండె. నేను హిమాలయములలో తిరిగినాను. ఇప్పుడు వింధ్యపర్వతమే నాకుహిమవత్పర్వతముగా తోచుతున్నది. ఎటుచూచిన తెల్లనిమేఘాలే. ఆ తెల్లని మేఘాలే దూరము నుండి ముచుకొండలున్నట్లున్నవి అంతా హిమాద్రాధితము. ఇంద్ర ధనుస్సు ఆకారములో కదా అగుపడేది. ఇపుడు మా విమానపు క్రింది భూమివైపు ఇంద్రధనస్సు ఏర్పడియున్నది. భూమ్యాకాశములకు కారణమ్యమెక్కడ? మిన్ను మన్నులకే భేదము లేనపుడు మానవ మానవులమధ్య భేదమెందుకు?

ఒకానొక స్థలమును గుర్తించుచు భూమిని చూచేకదా? కాని నాకు నేడు ఆకాశమునుబట్టి భూమి ఏర్పడ్డది. ఒకేసారి నేను ఆకాశముపైపు చూచేసరికి ఇది హైదరాబాదు ఆకాశము కదాయని నాకు తోచింది. కిందికి చూడగానే హైదరాబాదు, నీళ్ళు దాబాదు కట్టడాలు కంటబడెను. మా విమానము బేగంపేట నేలపై వాలెను. అంతగా కొట్టుకొను ఆ విమానము నేలను తాకగానే శాంతమొందెను. ఆ గాలి యాత్రికులు కూడ పంజరములో నుండి రెపరెపలాడించుతూ బైటబడ్డపిట్టలట్లు సంతోష భరితులైరి.

—శ్రీ వేంకటరావు రాయసం

చక్కని రాజమార్గము

"ముక్తి పొందడానికి "రామనామము" అనే చక్కని రాజమార్గము వుండగా, ఓ మనసా! అడ్డదారులు తొక్కనేల-" అని గానం చేశాడు త్యాగయ్య.

ఆ విధంగానే వరి పయిరునుండి అత్యధికమయిన లాభం పొందడానికి రాజమార్గం ఉంది. అదే "పేకేజి పద్ధతుల" మార్గము.

[1] విత్తనములు (2) ఎరువులు [3] నారు నాటడం, అంతరకృషి [4] చీడపురుగుల నివారణ అన్న నాలుగు అంశాలలో ఇంత వరకూ కనిపెట్ట బడిన అభివృద్ధి కరమయిన పద్ధతులన్నీ ఆచరించడమే "పేకేజి మార్గము" తక్కువ దిగుబడి అన్న రాతుసుడితో పోట్లాడడానికి ఈ మార్గము రామబాణము వంటిది.

ఈ మార్గమున మొదటి అంశం విత్తనములు, ఎడతెగని పరిశోధనల ఫలితంగా, ప్రతి రాష్ట్రములోనూ ఎన్నో మేలురకాల వరి విత్తనాలున్నాయి, ఎక్కువ దిగుబడినిచ్చేవి మంచి గింజల నిచ్చేవి, తక్కువకాలములో కోతకు వచ్చేవి, తెగుళ్ళను తట్టుకోగలిగేవి, చవుడు నేలలకు సరిపడేవి, లోతు నీటి సాగుకు తగినవి- ఇట్లు వివిధ వరి రకాలున్నాయి. మన ఆంధ్ర రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకూ సరిపడినవి. బాగా ప్రచారం పొందినవి, ఎం. టి. యూ-1, ఎం. టి. యూ-3, ఎస్. ఎల్. ఓ - 13, హెచ్. ఆర్-85, జి. ఇ. బి-24, ఆర్. డి. ఆర్-4- అన్నీ కూడా మేలురకాలే. ఇవికాక వరి పయిరును నాశనంచేసే వాటిలో దారుణమయిన "అగ్గితెగులు" (మసి తెగులు, మెడవిరుపు తెగులు) ను తట్టుకుని బ్రతకగల 6517, ఎం. 1334, సి. 5352 వంటి వరి రకాలున్నాయి. కనుక రైతు తనకు సరిపడిన మేలురకం విత్తనాలనే ఎన్నుకోవాలి.

ఇంకా తర్వాతి అంశము ఎరువులు. వరి మొక్కలకు వలసిన పుష్టినిచ్చి, భూసారమును పెంచించగలవి పచ్చియాకు ఎరువులు డెంఛా, సీమజీలుగ (సెస్బేనియా) నగరకేసరి (గ్లెరిసీడియా) లాంటి మొక్కలను పొలములోనే పెంచి పడేసి దున్నడం ఒక పద్ధతి లేదా గట్లమీద, బాటల ప్రక్కల వీనిని పెంచి తర్వాత కొమ్మలను, ఆకులను నరికి తెచ్చి పొలములో వేసి దున్నడం ఇంకొక పద్ధతి. దీని తర్వాత రసాయనిక ఎరువులు. ఇవి చాల చాల ముఖ్యమయినవి. భాస్వరం వున్న ఎరువులను పచ్చియాకు ఎరువు మొక్కల విత్తనాలతో కలిపి గాని, పచ్చియాకు మొక్కలను పొలములోకి పడేసి నీరు పెట్టినప్పుడు గాని వేయాలి. అమోనియం సల్ఫేటు, యూరియా, కేల్షియం- అమోనియం- నయిట్రేటు వంటి నత్రజని ఎరువులను రెండు భాగాలుగా విభజించి రెండుదఫాలుగా వేయాలి. నారు నాటేటప్పుడు సగమూ, 30, 45 రోజుల తర్వాత ఇంకో సగమూ చొప్పున నత్రజని ఎరువులు వేయాలి. కొన్ని నేలలకు పొటాష్ ఎరువులు అవసరమవుతాయి. కాని చాలా రాష్ట్రాలలో కావలసిన ఎరువులు తగుపాళ్ళలో కలిపిన ఎరువుల మిశ్రమాన్ని వేయడమే మంచిది.

ఎరువులు వేసి మరీ ఎక్కువగా కాక మితముగా విత్తనాలు చల్లి శ్రద్ధగా నారుమడిని తయారు చేస్తే బలిష్ఠమయిన నారు మొక్కలు వస్తాయి. వీటినుండి వచ్చే పయిరు కడా చక్కగా పెరుగుతుంది. చిందర వందరగా పాదుకొక గుప్పెడు నారు మొక్కలు నాటడము మంచి పనికాదు. క్రమమయిన వరుసలో పాదుకు ఒకటి లేక రెండు మొక్కల చొప్పున నాటితే అవి సమాన కాలంలో సక్రమంగా పెరుగుతాయి. ఇట్లా వరుసలలో నారు నాటడం వల్ల అంతర కృషి సులభమవుతుంది. జపానుపయిపాటు పనిముటుతో కలుపుతీయడము వలన శ్రమ, ఖర్చు-రెండూ తగుతాయి.

ఆఖరి అంశము పయిరుని చీడపురుగుల నుండి కాపాడడం. వరి పయిరును పాడుచేసే చీడపురుగులు తెగుళ్ళు అనేకము వున్నాయి. అంచేత వరిపయిరుని మొదలునుండి తుది దాక వెయ్యికళ్ళతో కాపాడాలి. మొదట విత్తనాలకు "ఆర్గానో- మెర్క్యురియల్-కాంపౌండ్" పట్టించడము అవసరము. ఆ తర్వాత నారు మడి మీద పయిరు మీద మందు చల్లడము అవసరం. ఇట్లా గనుక అన్ని దశలలోనూ జాగ్రత్తపడితే పయిరు సురక్షితంగా పెరిగి పచ్చిబంగారం పండుతుంది.

ఈ పద్ధతులన్నీ దేశమంతటా అనుసరింప బడినాయి. వీటి వలన తప్పక రయితులకు అధిక లాభాలు వస్తాయన్న నిజం ఋజువయింది. కొందరికక్కడ, కొందరకక్కడ కాక అందరు రయితులూ ఈ పద్ధతులు అన్నింటినీ ఆచరించి రాజమార్గం ద్వారా లాభం పొందండి! దేశాన్ని సుఖితం చేయండి.

(ఎఫ్.ఐ.యు.)

వరి మొక్కలను వరుసలలో నాటితే అంతర కృషి సులభం అవుతుంది

28 న శ్రీ చ్యవన్ మాస్కో ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

భారత రక్షణమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ ఈ నెల 28న రైలుదేరి మాస్కోకు వెళ్లారు. ఆయన వెంట సర్వసేనాని జనరల్ జె. ఎన్. చౌధరి, నౌకాదళ ఉపాధికారి రిక్ అడ్మిరల్ ఎస్. ఎం. నందా, భారత నౌకాదళానికి చెందిన కెప్టెన్ బి. కె. డాంగ్ కూడా మాస్కో వెళ్తారు.

శ్రీ చ్యవన్ వెంట ఆయన సతీమణి శ్రీమతి వేనుతాయి. కూడా ఉంటారు.

రక్షణమంత్రి శ్రీ చ్యవన్ రష్యాలో దాదాపు 12 దినాలుంటారు. భారత రక్షణ సంపత్తిని దృఢపరుచుకోడానికి ఎట్టి ఆయుధాల్ని కొనవచ్చునో ఆయన విచారిస్తారు. మిగ్ విమానాల నిర్మాణపద్ధతాన్ని తరువాయి దశకు చేర్చడానికి అనువైన చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకతపై కూడా శ్రీ చ్యవన్ మాస్కో అధికారులతో చర్చలు జరుపగలరని తెలుస్తున్నది.

శ్రీ చ్యవన్ చర్చలను తగు ప్రాతిపదికను రచించేనిమిత్తం ఒక అడ్వాన్స్‌బృందం శుక్రవారం నాడే రైలుదేరి మాస్కో వెళ్తుంది. ఈ బృందానికి కేంద్ర మంత్రివర్గ కార్యదర్శి శ్రీ ఎస్.ఎస్ ఖేరా నాయకత్వం వహిస్తారు. రక్షణ ఉత్పత్తి వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి శ్రీ హెచ్. సి. సరీన్ ప్రత్యామ్నాయ వాయకుడుగా వ్యవహరిస్తారు ఇంకా ఈ బృందంలో పరోనాటిక్స సంస్థ మేనేజింగ్ డైరెక్టరు ఏస్ వైస్ మార్షల్ రంజన్‌దత్, ఏస్ వైస్ మార్షల్ హెచ్. ఎస్. ఛటర్జీ, రక్షణఉత్పత్తి శాఖ ప్లానింగు విభాగం డైరెక్టరు శ్రీ ఎస్. కృష్ణస్వామి, రక్షణమంత్రి ప్రైవేటు కార్యదర్శి శ్రీ ఆర్. డి. ప్రధాన్ ఉంటారు.

ప్రయిమరీ విద్యకే నోచుకోని చైనాబాలలు

న్యూఢిల్లీ, ఆగస్టు 18

చైనాలో బీద రయితుల పిల్లలకు ప్రయిమరీ విద్య, తీరని కోరికగానే వుండిపోయింది. తనకు యిష్టమయిన ఆర్థిక పథకాలనూ, ఆదర్శాల సాధనకు సంబంధించిన పథకాలనూ, అమలుపరచటానికని విద్యా పథకాలను "అమలుపరచకపోవటం", చైనా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానమే గ్రామీణ ప్రాంతాలలో ప్రయిమరీ విద్యా విషయంలో గూడా పెకింగ్ ప్రభుత్వము, యిప్పుడు ఈ విధానాన్నే అనుసరిస్తున్నది.

"బీద రయితులూ: మధ్యరకం రయితులూ తమ పిల్లలను, లెక్కలు, ఎకౌంటెన్సీ మొదలయినవి నేర్చుకోటానికి వెంటనే బడికి పంపాలని కోరుకుంటున్నారు" అని వుహాంగ్ రేడియో యిటీవల ఒక వార్తాప్రసారంలో తెలిసింది. "ఐతే యింటివద్ద యిబ్బందుల మూలముగా చాలా కుటుంబాలు యిలా చేయలేకపోతున్నాయి" అనిగూడా ఆ ప్రసారంలో చెప్పబడింది.

అయితే ఈ కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలేమిటో ఈ ప్రసారంలో వివరించకపోయినా, బడికి రుసుం చెల్లించటమన్నది చైనాలో బీద రయితులు ఎదుర్కొంటున్న కష్టాలలో ఒకటని అందరికీ బాగా తెలిసిన విషయమే. స్కూలుకు రుసుం చెల్లించే పద్ధతి చైనాలో అంతటా అమలులో వున్నది.

వ్యవసాయోత్పత్తి కుంటుపడుతుందేమోనన్న భయముతో పెకింగ్ ప్రభుత్వం, ఇంతవరకూ రయితుల పిల్లలకు సరియైనవిద్యను సమకూర్చటానికి యిష్టపడలేదు. అయితే, రయితులను సంతోషపెట్టటానికని ఇప్పుడు రయితుల పిల్లలకు ప్రమాణాలకు దీటుగాలేని ప్రయిమరీ విద్యను సమకూర్చటానికి ఆ ప్రభుత్వం కొత్త పథకాన్ని ఆలోచించింది. గ్రామీణ ప్రాంతాలలో "మామూలు ప్రయిమరీ పాఠశాలల" ను యేర్పాటు చేసే విధానాన్ని పెకింగ్ ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్నది. ఈ పాఠశాలలలో రాజకీయాలు, భాష, లెక్కలు నేర్పుతారు. "సాంఘిక విద్య" ను "వర్గ విద్య" ను సమకూర్చడమే దీని ఆదర్శం. ఈవిధానంలో పాఠ్యగ్రంథాలు అవసరం లేదు

రయితుల పిల్లలు రోజులో కొంతకాలంపాటు మాత్రమే పని చేసే ఈ పాఠశాలలను గూడా సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నారు. విద్యకన్న వ్యవసాయ క్షేత్రాలలో పనిపాటలకేఅధిక ప్రాముఖ్యం ఇస్తుండటమే ఇందుకు కారణం.

హన్మకొండలో ఆర్.టి.సి. డివిజనల్ ఆఫీసు

వరంగల్, ఆగస్టు 18

రోడ్ ట్రాన్స్‌పోర్టు డివిజనల్ ఆఫీసు నిన్నటి నుండి పనిచేయడము ప్రారంభించింది.

హన్మకొండలో ఏర్పరచబడిన ఈ కార్యాలయానికి హన్మకొండ, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, నిర్మల్, ఆసిఫాబాద్ డిపోల పరిపాలన కంట్రోలు అధికారం ఉంటుంది.

తూర్పు జర్మనీ వాణిజ్య ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 18

తూర్పు జర్మనీ విదేశ వాణిజ్య వ్యవహారాల ఉపమంత్రి కుర్టు ఎప్పరిన్ నాయకత్వంలో 12 మంది సభ్యుల వాణిజ్య ప్రతినిధివర్గం నేడు ఇక్కడికి వచ్చింది. భారతదేశంతో దీర్ఘకాలిక వాణిజ్య ఒప్పందాన్ని చేసుకొనడానికయి ఈ ప్రతినిధివర్గం కేంద్రవాణిజ్య మంత్రాలయంతో సంప్రదింపులు సాగిస్తుంది.

21-8-64 శుక్రవారం 12-30 గం॥ విడుదల

సి. ఎమ్. ధాకర్స్ :

మిస్టర్ ఎక్స్ ఇన్ బాంబే

దర్శకత్వం: శాంతిలాల్ సోని

సంగీతం: లక్ష్మీకాంత్-ప్యారేలాల్

తా:- కిషోర్ కుమార్, కుమ్ కుమ్, జీవనకళ, మోహన్ చోటి, లీలా, మిశ్ర, మదన్‌పూరి.

ఎగిరెగిరిపడుతూ గంతులువెట్టే వినోదళకటం మిస్టరీటూస్.

అశోక్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

శుక్ర, శని, ఆదివారములలో 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9 30.

మరియు మోహన్ - వారంగాబాద్

—శ్రీ శారద ఫిల్మ్స్ ఎక్స్ఛేంజి రిలీజ్

ఆగష్టు 21 విడుదల!

బసంత్ హైదరాబాద్

ప్యారడైజ్ సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారం 4 ఆటలు: ఉ॥ 11-00, 3-30, 6-15, 9-30.

మామా-వరంగల్ అశోక్ - నిజామాబాద్

నేటి రాత్రి నేటి రాత్రి

డీలక్స్ ఫిల్మ్స్ ప్రెజెంట్ మోహన్ సైగల్ యొక్క

మజ్బూర్

దర్శకత్వం: నరేంద్రసూరి

సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

తా॥ వహీదా రెహమాన్, విశ్వజీత్, నాజ్, లలితాపవార్, రాజేంద్రనాథ్

ప్యాలెస్ హైదరాబాద్ ప్యారడైజ్ పర్-కండిపన్డు, సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

—కపూర్ చంద్ అండ్ బ్రదర్సు రిలీజ్.

రు. నూటికియాభైవడ్డీ: అసలు అంతర్ధానమవగా అల్లరిపాలు

ఐనమాయకగృహిణులు

— వరంగల్‌లో విచిత్ర సంఘటన

(గోలకొండ పత్రిక విలేఖరి)

వరంగల్, ఆగస్టు 18

100 రూపాయలకు 50 రూపాయల వడ్డీ ఇచ్చే పద్ధతిపై ఆశపడిన ఆడపడుచులందరూ దాదాపు 70 వేల రూపాయల వరకు నష్టపోయిన ఉదంతం నగరంలో తీవ్ర సంచలనాన్ని కలిగించింది.

రవ్వావారి వాడలో నివసిస్తున్న ఒక స్త్రీ నూటికి యాభై రూపాయల వడ్డీ ప్రతినెలచెల్లిస్తానని ఆడపడచులకు ఆశచూపి, అనుకున్నట్లుగానే బంగారపు వస్తువుల ధరలుకట్టి వాటిపైవడ్డీ చెల్లిస్తూ అందరిని ఆకట్టుకొంటూ వచ్చింది. ఒకరినుండి, మరొకరికి వస్తువుల తరిస్తూ ఒకరికి సైలాన్ చీరెలు, మరొకరికి అనుకున్న వస్తు సామగ్రి ఈలా వారేదిరికి తేదిది చెల్లిస్తూ వచ్చిది. కాని విధి వక్రించింది. ఇలా విడ తనవస్తువులు తనకు ఉన్నిపాళంగా కావాలని పట్టు బట్టగా మొన్న యీ రహస్యం బట్టబయలైది.

మా సొమ్ములున్నాయంటే మా సొమ్ములున్నాయని ఒక్కొక్కరు ఆవిడవద్దకు చేరి అడగటం ప్రారంభమయింది. మొదటి రోజు 8 వేల దాకా అంచనా కట్టారు; ఆ తరువాత క్రమక్రమంగా నేటివరకు 70 వేలు అని నగరం మొత్తం వ్యాపించింది. అయితే ఏ ఒక్కరికి కూడా లిఖిత పూర్వకమయిన కట్టు బడి వ్రాతలు ఉన్నట్లు దాఖలాలు కనుపించుటము లేదు. కొందరికేమో వడ్డీల రూపంలో ఇచ్చినడబ్బు అసలుదానికంటెదాటినా వారు తమకు యింకా రావాలంటున్నారట! మరికొందరేమో ఏమీయివ్వకున్నా మావస్తువులు కూడా ఉన్నాయని చెప్పుకుంటున్నట్లు తెలుస్తున్నది.

ఒక భర్త తనకు తెలియకుండా తన భార్య తులాల బంగారం ఈడకు యిచ్చిన దుకు, అపకీర్తి నేరు బట్టబయలు కాగా భార్యను యింటినుండి గెంటివేసినట్లు పెద్దకొందరు శోకం కల్పించుకోగా తీరిగి భార్యను పిలుకుంటున్నట్లు వినికిడిగా ఉంది.

ఏది ఏమైనా స్త్రీల్లో సహితము ఇటటి వ్యాపార దక్షత కలిగినవారు వున్నారంటే అందరికి ఆశ్చర్యం వేస్తున్నది. మరి యింత డబ్బు యేమైనట్లు అని అడుగుతున్నారు. ఏభర్తకు తెలియకుండా ఏ భార్యా తన నగలను వేరవరులకు ఇవ్వదని, వారికి తెలిసియే యున్నా అధిక వడ్డీ వస్తున్నదన్న ఆశతో ఇంతవరకూ గప్‌చుప్‌గా ఉండి వడ్డీని అనుభవిస్తూ ఇప్పుడేమో భండారం బయటపడగానే, తమకేమీతెలియదని భార్యలపైన ఈతప్పంతా నెట్టి పారేస్తున్నారు.

ఇంతడబ్బు ఏలా మోసగించబడిన విషయమే నిజమైన పక్షంలో తక్షణం పోలీసులు విచారణ జరిపి ఇంతింత పెద్ద మొత్తాలను, బంగారాన్ని వస్తువులు యెవరెవరిచ్చారో, వారివారి లాభార్జన యెంతో, వారు తీసుకున్న వడ్డీయెంతో విచారణ జరిపి దురాశతో యెక్కువ వడ్డీని తీసుకున్నవారిపై వారి ఆదాయంపై ఇన్‌కంటేక్సు అధికారులు సహితం విచారణ జరిపించాలని కొంతమంది కోరుతున్నారు.

అవినీతి నిర్మూలనకు రాష్ట్రంలో కృషి

ఈ నెల 20 నుండి నగరంలో సమావేశాలు

హైదరాబాదు, ఆగస్టు 18

అవినీతినిర్మూలనకు గైకొనవలసిన చర్యలను గురించి చర్చించి ఒక కార్యక్రమాన్ని రూపొందించుకునేందుకు ఈనెల 20. 21. 22 తేదీలలో సదాచార సమితి రాష్ట్రశాఖ ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో పాల్గొనవలసినదిగా భారత్ సేవక్ సమాజ్ కార్యకర్తలకు ఆహ్వానం పంపుతూ, ఇటీవలే ఢిల్లీ వెళ్ళి అఖిలభారత సదాచార సమ్మేళనంలో పాల్గొని నగరానికి తిరిగి వచ్చిన భారత్ సేవక్ సమాజ్ రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. సుల్తాన్ దిగువ ప్రకటన చేశారు.

"ఎన్నికలు, అసూయ, తదితర వ్యక్తిగత ద్వేషాలు కారణముగా అనేక సందర్భాలలో అవినీతి, లంచగొండి సమస్యలు గోరంతలు కొండంతలుగా చిత్రించబడుచున్నప్పటికి, దేశంలో పైనుండిన ప్రజాజీవితం అవినీతి పూరితమై కలుషితం గావింపబడుచున్నదన్న సత్యమును మాత్రం మనం కాదనజాలము. ప్రభుత్వ, ప్రజారంగములు పరిశుద్ధం చేయబడ వంతకాలం జాతీయ, అంతర్జాతీయ సమస్యలు పరిష్కరించబడకపోగా, క్రమేణా జాతి నిర్వీర్యమై నిరాశా, నిస్పృహలకు గురియై అంతకలహాలు, కల్లోలాలు చెలరేగి, దేశ స్వాతంత్ర్యమునకే ముప్పువాటిల్లగల ప్రమాదం లేకపోలేదు. దూరదృష్టిగల మన ప్రియతమ నాయకులు శ్రీ గుల్జారీలాల్ నందా జాతిని కబళించుచున్న ఈ అవినీతి లంచగొండి విచారాలను దేశంనుండి తరిమికొట్టడానికి కంకణం కట్టుకొని కృషిచేస్తున్నారు.

2 రోజులు మాత్రమే!

లలితా ఫిల్మ్స్ :

చరణదాసి

(కొత్త ప్రింటు తెలుగు)

తా: వాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, అంజలి, సావిత్రి, రేలంగి, జావకి, ఎస్.వి. రంగారావు, రమణారెడ్డి, సూర్యకాంతం మొ॥

దర్శకత్వం: టి. ప్రకాశ్ రావు

బసంత్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

—ప్రమోద్ పిక్చర్స్ రిలీజ్.

6 వ సంయుక్త వారం

శ్రీ విఠల్ ప్రొడక్షన్స్ అండ్ కో వారి:

అగ్గి పిడుగు

నిర్మాత, దర్శకుడు: బి. విఠలాచార్య.

సంగీతం: రాజన్-నాగేంద్ర.

లిరిక్స్: సి. నారాయణరెడ్డి.

తా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, రాజనాల, నాగయ్య, బాలకృష్ణ, రాజశ్రీ, జయంతి.

సాగర్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

3వ వారం!

మార్కండేయ- వరంగల్.

—పూర్ణా రిలీజ్.

చూసి తీరవలసిన చిత్రం!

దీపక్ : హైదరాబాద్

అంజలి: సికిందరాబాద్

డాక్టర్ చక్రవర్తి

ఆటలు: 2-15, 6-00, 9-15.

యు.పి. అసెంబ్లీలో గందరగోళం:

28 మంది ప్రతిపక్ష సభ్యులసస్పెన్షన్

లక్నో, ఆగస్టు 18

శాసనసభ వ్యవహారాల నిర్వహణకు ఇంగ్లీషు కొనసాగింపు బిల్లు చర్చకు వచ్చినప్పుడు మొన్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో చెలరేగిన గందరగోళాన్ని పురస్కరించుకొని 28 మంది సభ్యుల సభ్యత్వం తాత్కాలికంగా నెలరోజులపాటు రద్దుచేయబడింది వీరిలో ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ లక్ష్మణ్ రామ్‌కర్మ సభ్యత్వం మాత్రం 15 రోజుల కొరకే రద్దుచేయబడినది.

"సస్పెండ్" అయిన 27 గురిలో శ్రీయుతులు రామసుందర్ పాండే, ఉగ్రసేన్ సంయుక్త సోషలిస్టు పార్టీ గ్రూపు నాయకుడు ఉపనాయకుడు, కమ్యూనిస్టు పార్టీ నాయకుడు ఎస్. ఎ. అహమద్, ఇండిపెండెంటు గ్రూప్ లీడర్ భవానీసాహీ, జనసంఘ చీఫ్ విప్ శాంబశేశ్వరప్రసాద్, స్వతంత్ర పార్టీ గ్రూప్ ఉపనాయకుడు విజయ సింగ్, రిపబ్లికన్ పార్టీ ఉపనాయకుడు భగ్వాన్‌దాస్ కూడా ఉన్నారు.

బిల్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ పఠనాలకు వచ్చినప్పుడు ప్రతిపక్ష నాయకుల రాజ్యాంగపరమైన బంధమయిన అభ్యంతరం లేవనెత్తి, ఈ బిల్లు సభా వ్యవహారాల సంఘంచే పరిశీలింపబడకుండా ఆకస్మికంగా అజెండాలో చేర్చబడినదని పేర్కొంటూ ఇలాంటి అవాంఛనీయ రాజ్యాంగ విరుద్ధ సంఘటనలు సభావ్యవహారాల సంఘానికే తలవంపులేగలవని వాదించారు.

సభాధ్యక్ష స్థానంలోఉన్న ఉపసభాపతి ప్రతిపక్షాల వారు లేవనెత్తిన "పాయింట్ ఆఫ్ ఆర్డర్"ను తోసిపుచ్చి కార్యక్రమం త్వరితగతిన కొనసాగిం చ ప్రయత్నించగా ఈ గందరగోళం పెరిగి భయానకమైది సుమారు 50 మంది ప్రతిపక్షాలవారులేచి తమ తమ స్థానాలలో నిల్చొని పిడికిళ్ళు బిగించి గట్టిగా బల్లలు గుద్దుతూ [షేమ్ షేమ్, బనారసీదాస్ మర్దాబాద్, హిందీఅమర్‌రహో డౌన్‌విత్ ఇంగ్లీష్ సిగ్గుచేటు సిగ్గుచేటని, బనారసీలాల్ ముర్దాబాద్ అనీ, ఇంగ్లీషు పోవాలనీ, హిందీ అమరమవాలని 10 నిమిషాలపాటు పెద్దపెట్టున అల్లరిచేస్తూ నినాదాలిచ్చారు సభా కార్యక్రమము తాత్కాలికంగా నిలిపివేశారు. సభా కార్యక్రమము తిరిగి ప్రారంభమైనప్పుడు సహకార శాఖామంత్రి శ్రీ బనారసీదాస్ తనసభ్యుల సస్పెన్షన్‌కు ప్రతిపాదించారు.

28 మందిలో ఒకరిని 15 రోజుల కొరకు మిగతా వారిని ఒక్కొక్క నెలకొరకు సస్పెండ్‌చేస్తూ డిప్యూటీ స్పీకరు వారందరినీ పేరుపేరున పిలిచి బైటకు పంపారు. వారిలో కొందరిని మార్షల్ ద్వారాలవంతాన బైటకు గెంటించారు. అంగరక్షకుల ద్వారా బైటకు పంపిన వారిలో కమ్యూనిస్టు పక్ష నాయకుడు ఎస్.ఎ. అహమద్, స్వతంత్రపార్టీ ఉపనాయకుడు విజయ సింగ్ కూడా ఉన్నారు.

తేరళ బియ్యం అవసరాలు

వీలయినంతగా తీర్చుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హామీ

హైదరాబాదు, ఆగస్టు 18

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డిని కేరళ ఆహార మంత్రి ఇ. పి. పౌలోస్ కలసి తమ రాష్ట్రపుబియ్యం కొరతను తీర్చడానికయి ఎక్కువ బియ్యాన్ని విడుదల చేయవలసిందిగా కోరారు. ఆంధ్రప్రదేశ్ కేరళ ఆహార కొరతను తీర్చుటకు వీలయినంతవరకు తోడ్పడగలదని పౌలోస్‌కు ఆంధ్ర మంత్రులు హామీ ఇచ్చారు.

భీకర పోరాటం

శ్రీ నందాగారి పిలుపు నందుకొని సమాజ కార్యకర్తలు ఈ దురాచార మహమ్మారితో భీకర పోరాటమును కొనసాగించడానికి నిర్ణయించుకున్నారు. ఈ పోరాటంలో కార్యకర్తలమగు మనం ఎదుర్కోవలసిన విషమ సమస్యలు మనకు తెలియకుండా పోలేదు. అనేక సందర్భాలలో మనం ప్రాణత్యాగమునకు సైతం సిద్ధపడవలసి వుంటుంది. కాని మహాకార్యాలు మహా విఘ్నాల మధ్యనే సాధించబడిన వన్న చరిత్రను విస్మరించకుండా పని చేసినట్లయితే మనకు విజయతథ్యం."

యువతిపై దౌర్జన్యం: నగల అపహరణ

వరంగల్ కోటలో సంఘటన

(గోలకొండ పత్రిక విలేఖరి)

వరంగల్లు, ఆగస్టు 18

వరంగల్లు కోటనుండి కూరగాయల మార్కెటుకు కూరగాయలు అమ్మేనిమిత్తం వస్తున్న ఒక నడివయస్సు వనితపై గుర్తు తెలియని ఒకదొంగ దాడిజరిపి దాదాపు 2 తులాల బంగారు చేయు పుస్తే నల్లపూసల గుండ్లు అపహరించాడని అతి విశ్వసనీయముగా తెలుస్తున్నది.

ఈనెల 10వ తేదీ ఉదయం 5 గంటలకు మార్కెటుకు కూరగాయలు అమ్మడానికి తెస్తున్న ఈ యువతి, మరికొందరితో కలిసి కోటమొదటి సింహద్వార (మెట్టుదర్వాజ) దాటగానే గుర్తుపట్టని ఒకదొంగ ఈ నడివయస్కురాలిపై దాడిచేసి కత్తెరతో పుస్తెకాడును కత్తిరించి చేసులో పడి అదృశ్యుడయ్యాడు. ఈహఠాత్ సంఘటనకు వెంటనున్న వారుకూడా భయభ్రాంతులయి పరుగులు తీయవలసి వచ్చినది. ఈ సంఘటన జరిగిన మరునాడు కోటనుండి నగరానికి వచ్చే పెరుగు, పాలు, కూరగాయలు అమ్మకం తదితర పనులపై వచ్చే వారంతా పూర్తిగా తెల్లవారిన తర్వాతనే నగరానికి రావటం జరిగింది. ఇందువల్ల నగరములో ఉదయం పాలు, పెరుగు, కూరగాయల కోసం వీరిపై ఆధారపడిన వారంతా ఇబ్బందులకు గురి కావలసి వచ్చింది. పోలీసు అధికారులు తగుజాగ్రత్తా చర్యలు తీసుకొనటంఅవసరమని ప్రజలు భావిస్తున్నారు.

పెట్రోల్ ఐపోగా తప్పనిసరై క్రిందకు దిగినవిమానం

భువనగిరి సమీపాన సంఘటన

హైదరాబాద్, ఆగస్టు 18

బెంగుళూరు నుండి పంజాబు వెళుతున్న కొత్త విమానమొకటి ఈ నెల 14 వ తేదీ సాయంత్రం అనివార్య కారణములవల్ల మార్గ మధ్యములో భువనగిరి సమీపాన దింపివేయబడినట్టు గోలకొండ పత్రిక విలేఖరి శ్రీ డి. పాపయ్య తెలుపుతున్నారు.

వి. టి. డి. క్యు. పి. నెం. 752గల ఈ విమానంలో పైలట్ ఇనస్పెక్టర్‌తో పాటు ఒక ప్రయాణీకుడు కూడ ఉన్నారు. ఆకాశం మేఘావృతమైనందున ముందుమార్గం తెలియక కొంత సేపు వృథాగానే గగన విహారం జరుపడంతో విమానంలో పెట్రోలు అయిపోవచ్చినదనీ, గత్యంతరం లేని పరిస్థితుల్లో భువనగిరి గంజ్‌కు కొద్దిదూరాన గల మైదానంలో ఆరోజు సాయంత్రం నాలుగు గంటలకు ఈవిమానము దింపివేయబడినదని, ఈ వార్త తెలియగనే హుటాహుటిని వెళ్ళినపోలీసులు విమానానికి కావలా కాశారని ఈ వార్త తెలుపుతున్నది.

Edited Printed and Published by N. Narotam Reddy M.A. for the Golkonda Publications Ltd Golkonda Printing Press Hyderabad A.P.



హైదరాబాద్-ఎ

గురువారం, ఆగస్టు 20

405.4 మీ (740 కిలోసై)

ఉ॥6-30 సుప్రభాతం, 6-40 అం-వా. 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా. 7-15 సంకీర్తనం (భక్తిపాటలు), 7-30 వాద్యసంగీతం 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 విజయవాడ వలె 8-30 విజయవాడవలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥12-30 కార్మికులకార్యక్రమము 1-00 స్త్రీలకు ఉర్దూ 1-30 చిత్రసీమ 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 సుగం సంగీత్ 2-10 ఉ-వా, 2-20 సచైగంధర్వ 2-30 ప్రసార సమాప్తి.

సా॥6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ బివలె 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే) 8-30 ఢిల్లీనుండి రిలే, 8-40 విరామ సంగీతం 8-45 బి ఎన్. పట్టర్జన్ 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా 9-15 ఆంగ్లములో 9-25 విరామ సంగీతం, 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము కుంజాలి మరక్కార్ (తెలుగు) (మద్రాసు నుండి రిలే) 10-30 అం-వా, 10-35 ప్రసారసమాప్తి

హైదరాబాద్-బి

[389.42 మీ (3355 కిలోసై

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥6-30 హైదరాబాదు ఎ వలె. 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 ప్రసారసమాప్తి.

42.(2 మీ (7140 కిలోసై

(హైదరాబాద్ మాత్రమే)

మ॥12-30 హైదరాబాద్ ఎ వలె. 1 00 జి మీనాక్షి 1-30 హైదరాబాద్ ఎ వలె 2-10 జి. మీనాక్షి 2-30 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥6-00 హైదరాబాదు ఎ వలె. 7-30 వ్యవసాయోత్పత్తి- అభివృద్ధి ప్రత్తిపంట పెంచుచేయుట ప్రసంగం ఉ. సత్యనారాయణ 7-45 హైదరాబాద్ ఎ వలె, 8-30 వి. అంకయ్య 8-55 హైదరాబాదు ఎ వలె, 9-15 చెప్పుకోతగ్గ వార్తలు 9-30 హైదరాబాదు ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-సి

245.9 మీ 1220 కిలోసై)

(వివిధ భారతి రిలే)

విజయవాడ

357.1 మీ [840 కిలోసై]

ఉ॥6-30 సుప్రభాతం 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, తరంగాలు 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగం, 7-30 విజయమూరి లక్ష్మి 8-00 అం-వా, 8-15 ప్రాంజలి 8-30 సుందరపల్లి సూర్యనారాయణ మూర్తి: క్లారినెట్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥12-30 కార్మికులకార్యక్రమం [హైదరాబాదునుండి రిలే], 1-00 సుందరపల్లి సూర్యనారాయణమూర్తి క్లారినెట్ 1-30 లలిత సంగీతం 1-40 హిం-వా, 1-50 తె-వా. 2-00 ప్రసార సమాప్తి.

సా॥6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 ప్రస్తుతాంశము, (హైదరాబాదు నుండి రిలే), 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 పిల్లల సంగీతం, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాసునుండి రిలే), 8-30 ఢిల్లీనుండి రిలే 8-40 లలితసంగీతం, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా 9-15 ఆంగ్లములో 9-25 విరామ సంగీతం, 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము కుంజాలి మరక్కార్ [తెలుగు] (మద్రాసు నుండి రిలే), 10-30 అం-వా, 10-35 ప్రసారసమాప్తి

విజయవాడ-బి

300 మీ (1500 కిలోసై)

(వివిధ భారతి రిలే)

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ 930 కిలోసై)

సా. 6-00 నుండి రా॥9-30 వరకు

.....

కరాచీలో వర్షాలకు ఇళ్ళు కూలి 7 గురి మృతి

కరాచీ, ఆగస్టు 18

నిన్న కరాచీనగర లో కుంభవృష్టి కురిసింది. అనేక గృహాలు దెబ్బతిన్నాయి. ఇళ్లు కూలిపోయి 7 గురు మరణించినట్లు నేడు తెలియవచ్చింది.

గవర్నమెంట్ ఎంప్లాయీస్ (కన్స్యూమర్స్) కో-ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్

(రిజిష్టర్డు నెం. టి. ఎ. 191)

సి. ఎస్. బి-8, మొకరంజాహి రోడ్, హైదరాబాద్ (ఆం.ప్ర)

గ్రామ్స్: అవాజ్‌ఘర్ ఫోన్: 42946

టెండర్ నోటీసు

సమూనాలతో స్టోర్స్‌కు బియ్యం, పప్పు ధాన్యములు, గోధుమలు, జొన్నలు మరియు నూనెలు మొదలైన అన్ని రకములు సప్లయి చేయుటకు లైసెన్సు పొందిన డీలర్లనుండి 31-8-64 సా॥ 6-0 గం॥ వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

సప్లయి చేయవలసిన రకములు, మొత్తములు మరియు యితర వాణిజ్య సరకుల వివరములను 0-25 న. పై. చెల్లించి స్టోర్స్‌కార్యాలయంనుండి పొందవచ్చును. టెండర్లు 2-9-64 సా॥ 7-0 గంటలకు తెరువబడును. ఏ కారణము చూపక ఏ టెండరునయిన నిరాకరించుటకు మేనేజిమెంటుకు హక్కుగలదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చిట్ టెండరు నోటీస్

ఈ దిగువ కట్టడపుపనులు చేయుటకై రిజిష్టరైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధివహించిన సంస్థలవద్దనుండి సీలుచేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-00 గంటల వరకు హైదరాబాదు ప్రధాన కార్యస్థానంగాగల మెదక్ సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజినీరుగారిచే స్వీకరించబడును.

అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరర్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

వ. నెం.	పనుల పేర్లు	కంట్రాక్ట్ పద్ధతి	బయానా ధనం మొత్తం	అగ్రిమెంట్ బాండ్ వ్రాయు సమయములో చెల్లించవలసిన సెక్యూరిటీ ధరావత్తు	పని పూర్తి చేయవలసిన కాలపరిమితి	టెండరు పత్రముల ధర అమ్మకపు పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్మకపు తేది	టెండరుకొరకు పత్రము స్వీకరించు తేది
1	2	3	4	5	6	7	8	9	10
1.	పెద్దవాగుకు ఆనకట్ట (ముచింట్ల అప్పనపల్లి, తిరుమలపల్లి) గ్రామాల చెరువులకై ఆత్మకూరు తా॥ మహబూబ్‌నగర్ జిల్లా.	K-2	రు. 3,868/-	—	ఒక సంవత్సరము	34-00	21-8-64 నుండి 24-8-64 వరకు	22-8-64	19-8-64

ప్లానులు స్పెసిఫికేషన్‌లతో సహా టెండరుపత్రములు దిగువ సంతకము చేసిన అధికారి కార్యాలయము నుండి అమ్మకపు పన్నుతోసహా రొక్కంగా చెల్లించి పైవ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు ఏరోజనైన ఉదయం 10-30 గంటలనుండి సాయంత్రము 5-00 గంటల వరకు పొందవచ్చును.

కె. నాగేశ్వరరావు

సూపరింటెండింగ్ ఇంజినీరు, పి. డబ్ల్యు. డి. మెదకు సర్కిల్, హెడ్‌క్వార్టర్స్, హైదరాబాదు.